VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

70|309

సినిమా నవలలు
శ్రీ కృష్ణార్జున యుద్ధం 80 న పై
ఇరుగు - పొరుగు 75 న పై
చిట్టి తమ్ముడు 75 న పై
పోస్టేజీ ఒక్కొక్కదానికి 15 న పై
విడికాపీలు వి. పి. లు పంపబడవు
అన్నపూర్ణా పబ్లిషర్సు,
ఏలూరురోడ్డు విజయవాడ 2

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం 203 A

సంపుటి 12 | విజయవాడ • 9 జనవరి 1963 • బుధవారం | సంచిక 273

అందరికి నిత్యావసరములు కస్తూరి మాత్రలు బాలకిస్ [illegible]
మా స్టాకిస్టులుగా నుండుటకు మిక్కిటమేనా !

వినిమయదార్ల సహకారస్టోర్సుకు ఎక్కువ ఋణసౌకర్యం అవసరం

కేంద్రప్రభుత్వానికి తాను చేసిన సూచనపై రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

బ్యాంకులద్వారా ఇట్టి నగదు ఋణసౌకర్యానికి హామీ యివ్వాలని తెలియజేసినట్లు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ జనవరి 8

భారత దేశమంతటా విస్తృత సంఖ్యలో నెలకొల్పుతున్న వినిమయదారుల సహకార విక్రయసంఘాలకు ఇంకా ఎక్కువ ఋణ సౌకర్యం కలిగించాలని లేని పక్షంలో అవి జయప్రదంగా కొనసాగలేవని తాను కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ప్రభుత్వం ఈ సహకార వినిమయ సంఘాలకు తాను అప్పు పెట్టడమే కాక, మరికొంత హెచ్చుమొత్తాలు బ్యాంకు లిచ్చేటట్లు ప్రభుత్వ హామీ ఉండాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఉదాహరణకు ప్రభుత్వం ఒక వినిమయ సహకార స్టోర్సుకు రు 4 లక్షలు అప్పు యిచ్చిందనుకుందాం ఈ నాల్గు లక్షలతో ఈ సంఘాలు ఏ విధంగా పని చేస్తాయి? ఈ సంఘాలు రోజువారీ వ్యాపారం నడుపుడానికి మరొక పెద్ద మొత్తం కూడా ఏ బ్యాంకు నుండైనా తేవటానికి అవకాశం యివ్వాలి అని అన్నారు. ఈ వివరాలను తాను కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చానని అన్నారు.

సహకార వ్యవసాయ సంఘాలగురించి మాట్లాడుతూ వీనికి నిర్దిష్టమైన సోషలిస్టు స్వభావాలు కలవని కాని ఈ సహకార వ్యవసాయ సంఘాలను ఆదరణ యోగ్యమైన రాజకీయ విధానాలకు జోడించాలన్నది తన ఉద్దేశ్యమని అన్నారు. ముందు వెనుకలు చూడకుండా దిగడం తన అభిమతం కాదన్నారు.

రాష్ట్రంలోని అమ్మకంపన్ను విధానాన్ని ఇంకా ఎక్కువ ఆదాయం రాబట్టడానికి వీలుగా సంస్కరించదలిచామని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. అదే సమయంలో కొంత భారాన్ని కూడా తగ్గించే విధంగా ఈ సంస్కరణ ఉంటుందన్నారు రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అమ్మకం పన్ను విధానపై శ్రీ లోకనాథన్ పరిశీలన జరుపుతున్నారనీ, ఆయన నివేదిక కోసం తాము ఎదురు చూస్తున్నామనీ అన్నారు. ఈ నివేదిక ఫిబ్రవరి మొదటి వారంలో అందుతుందని తెలుస్తోంది.

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సర వ్యయం

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరం వ్యయం రు. 64 కోట్ల నుండి రు 70 కోట్లవరకు ఉండవచ్చు అని అభిప్రాయం అన్నారు. కేంద్రం తన వాటా గా మనకు ఈ మూడవ సంవత్సరానికి ఇచ్చే [illegible] కాగలదని అన్నారు.

ఏ ప్రణాళికలోనైనా మూడవసంవత్సరంలో వ్యయం హెచ్చుగానే ఉంటుందని రాష్ట్రప్రభుత్వం ముందు రు 70 కోట్ల వరకు ఖర్చుపెట్టదలచిన ఏటికీ జాతీయ అత్యవసర పరిస్థితి ఏర్పడటంవల్ల రు 50 కోట్లకు తగ్గించుకోవలసి వచ్చిందని అన్నారు. అయితే ఈ సంవత్సరం ఆఖరుకు రు 64 కోట్లనుండి రు 66 కోట్ల వరకు వ్యయం ఉండక తప్పదన్నారు

కొలంబో పథకానికి చైనా సుముఖత

పెకింగ్, జనవరి 7

భారత చైనాదేశాల సరిహద్దు వివాద పరిష్కారానికి ఆసియా ఆఫ్రికా దేశాల కొలంబో సమావేశం చేసిన ప్రతిపాదనల పట్ల తన ప్రభుత్వం సుముఖత కనబరచిందని చైనా నేడొక ప్రకటనచేసింది

చైనా నాయకులకూ, కొలంబో మహాసభ రాయబారులకూ జరిగిన చర్చల ఫలితంపై ఒక సంయుక్త ప్రకటన వెలువడింది కొలంబో ప్రతిపాదనలు చైనాలో ప్రచురింపబడలేదని నవచైనా వార్త తెల్పుతోంది.

చైనా ప్రధాని చౌ ఎన్ లై, లంకాప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే ఈ సంయుక్త ప్రకటనను జారీచేశారు

సంయుక్త ప్రకటనలో ఈ విధంగా వుంది "పెకింగులో సంభాషణలు స్నేహ, సౌహార్ద్ర వాతావరణంలో జరిగాయి ఈ చర్చలు సంప్రతింపులకు తోడ్పడతాయని, ఉభయదేశాల ప్రధానులూ అభిప్రాయ పడ్డారు "సమస్యా పరిష్కారం ఆఫ్రికా ఆసియాదేశాల బాండుంగ్ సమావేశస్ఫూర్తికి శాంతియుత సహజీవనానికి అనుగుణంగా వున్నాయి

చైనా ఏకపక్షంగా యుద్ధవిరమణ చేయడమూ, భారత చైనా సరిహద్దున యుద్ధరంగాల నుండి సైన్యాలను ఉపసంహరించుకోవడమూ, "శాంతియుత పరిష్కారానికి" చైనా చిత్తశుద్ధికి నిదర్శనంగా శ్రీమతి బండారునాయకే విశ్వసించినట్లు ఈ ప్రకటన తెల్పుతోంది

కొలంబో సమావేశంలో పాల్గొన్న ఆసియా ఆఫ్రికా దేశాలకు చౌ ఎన్ లై కృతజ్ఞతలు [illegible] శ్రీమతి బండారునాయకే శ్రీ

(మిగతా 4 వ పేజీలో)

10మంది కమ్యూనిస్టు నాయకుల విడుదల

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, జనవరి 7

ఇటీవల భారతరక్షణ నిబంధనల ననుసరించి అరెస్టుకాబడిన ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుల్లో పది మందిని వెంటనే విడుదల చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఉత్తర్వుచేసింది విడుదలయిన వారిలో ఐదరు శాసనసభ సభ్యులు ఉన్నారు

శాసనసభ్యులు: శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

విడుదలైనవారి ఇతరులపేర్లు శ్రీయుతులు ఎం. వి. భద్రం (విశాఖజిల్లా పార్టీ కార్యదర్శి) కంభంపాటి సత్యనారాయణ (ఎండికం సంపాదకులు), ఏటుకూరి బలరామమూర్తి (విశాలాంధ్ర సంపాదకవర్గ సభ్యులు), జె యస్ ఆర్ అంజనేయశాస్త్రి (కృష్ణాజిల్లా పార్టీ కార్యదర్శి,) జోశ్యభట్ల సత్యనారాయణ (ఆంధ్ర ప్రదేశ్ కార్యదర్శి), సెక్కలపూడి రామారావు (పశ్చిమ గోదావరిజిల్లాపార్టీ కార్యదర్శి) వి. అనంతరామయ్య (నెల్లూరు ప్రముఖ న్యాయవాది), శ్రీ తురిమెళ్ళ గోవిందయ్య (రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి)

శ్రీగద్దెలింగయ్య నిర్యాణం



విజయవాడ జనవరి 8

సుప్రసిద్ధ స్వాతంత్ర్యయోధుడూ, గ్రంథకర్త ప్రముఖ ప్రచురణకర్తయిన శ్రీ గద్దెలింగయ్యగారు నెల్లూరులో నేటి ఉదయం గుండెపోటువల్ల హఠాన్మరణం చెందారని తెలియజేయటానికి చింతిస్తున్నాం వీరి వయస్సు 61 సంవత్సరాలు

గద్దె లింగయ్యగారు 1930 లో సత్యాగ్రహ ఉద్యమాల్లో జైలుకు వెళ్ళారు విప్లవయుగం అనే గ్రంథం వ్రాసినందుకు ప్రభుత్వం 1940 లో వీరికి ఒక్క సంవత్సరం శిక్ష విధించింది శిక్ష పూర్తికాగానే ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో డిటెయిన్ చేసి 1944 లో విడుదల చేశారు. కాంగ్రెసు సోషలిస్టు పార్టీలోను, కమ్యూనిస్టు పార్టీలోను వీరు కొంతకాలం సభ్యులుగా ఉన్నారు.

వీరి స్వగ్రామమైన కృష్ణాజిల్లా ఎల

(మిగతా 4 వ పేజీలో)



ధూమపాన ఆచారం
లోకమంతా యాష్-ట్రేయేనా?
మీ చుట్టు ప్రక్కలగల ఏ వస్తువుల మీదనైనా సిగరెట్ బూడిదను దులపరాని మీ మర్యాదైన అలవాట్లు ప్రశంసనీయం అష్-ట్రె మీకు కనిపించక పోతే దానిని అడుగుట చాలా మంచిది కాలుచుండే పీకలను అగిపెట్టెలోగాని మరెక్కడైనాగాని వేసి నొక్కుట మానుట ప్రమాదకరం.
ధూమపానమునకు బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ


నేడే చూడండి!
నరనారాయణుల నెయ్యము - వియ్యము - కయ్యము
నభూతో నభవిష్యతి అన్నట్లుల నవరసభరితముగా సృష్టించిన మహత్తర పౌరాణిక చిత్రము!
జయంతి పిక్చర్స్ వారి
శ్రీకృష్ణార్జున యుద్ధము
నిర్మాత దర్శకుడు
కె.వి.రెడ్డి B.Sc (HONS)
వాహిని విడుదల

TARAKA

విశాలాంధ్ర

డిటెన్యూలను విడుదలచేయాలి

మన రాష్ట్రంలో భారత రక్షణ చట్టం క్రింద కమ్యూనిస్టు నాయకుల్ని నిర్బంధంలో పెట్టి నెలా 20 రోజులవుతోంది

నిన్న విడుదలైన నవారితో సహ ఇప్పటికి పదకొండుమందిని విడుదలచేసినా ఇంకా 22 మంది జైళ్ళలోనే వున్నారు

దేశ రక్షణకు సకల విధాలా సహాయం చేయాలని కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా తీర్మానించిన తర్వాత అసలు కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేయడమే ఒకతప్పు

కమ్యూనిస్టులుగా ఎవరినీ అరెస్టు చేయడంలేదనీ కమ్యూనిస్టుపార్టీలోని 'చైనా అనుకూల వర్గాన్ని మాత్రమే అరెస్టు చేస్తున్నామనీ సాకు చెప్తున్న ప్రభుత్వం, తా నరెస్టు చేసినవారు దేశ రక్షణ కేవిధంగా ప్రతిబంధకం కలిగిస్తున్నారో నిర్దిష్టమైన నేరారోపణగాని విచారణగాని రుజువుగాని లేకుండా నిర్బంధించడం రెండో తప్పు

ఏ పార్టీ అయినా ఒక తీర్మానం చేస్తే ఆ పార్టీలోని వారంతా దానికి బద్ధులై అమలు పరుస్తారనేది సామాన్య సంప్రదాయం అదలా వుండగా క్రమశిక్షణకు పేరెన్నిక గన్న కమ్యూనిస్టుపార్టీలో తీర్మా[illegible]నులు పరిచేవారని అమలు [illegible]వారని విభజించి విచక్షణ [illegible]ం మూడో తప్పు

[illegible]మూ దేశం అవలంబించిన [illegible]ధానాలూ ప్రమాద [illegible]టిని సంరక్షించుకోడా [illegible]న్ని సమీకరించవల [illegible]మయం [illegible]లా కమ్యూనిస్టు [illegible]కుల్ని నిర్బంధించటం అనేక [illegible]ష్టకరం

[illegible]యూనిస్టుపార్టీగానీ కమ్యూ[illegible] నాయకత్వాన నిర్వహించ[illegible]న్న కార్మిక రైతు సంఘాలు [illegible]గానీ దేశరక్షణను పటిష్[illegible]డానికి నిధి వసూళ్ళలోనూ [illegible]తిలోనూ చేస్తున్న అదర్శ[illegible] జగద్విదితం అలాగే భారత [illegible]త్వం దీక్షపట్టిన శాంతియుత తటస్థ వైదేశిక నీతికి ప్రణాళికాబద్ధ అర్థికవిధానానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కమ్యూనిస్టుపార్టీ యిస్తున్న పరిపూర్ణ సహాయంకూడా జగమెరిగిన సంగతి

చైనాతో సంభవించిన సరిహద్దు [illegible]ఘర్షణను సమగ్ర యుద్ధంలోకి [illegible]వర్తన చేయాలనీ ఆ పేరిట పశ్చిమరాజ్యాల సేనల నాహ్వానించి దేశరక్షణ యావత్తూ వాటికి కట్టబెట్టాలని తటస్థ విధానానికి తిలోదకా లివ్వాలనీ స్వతంత్ర, ఏ యస్ పి జనసంఘం సోషలిస్టుపక్షాలు దేశంలో తీవ్రమైనఆంతరంగిక సంక్షోభం తేవడంకోస కుట్రలు పన్నుతున్నాయి నాయకత్వాన్ని తొలగించా వారి తాపత్రయం పార్లమెం[illegible]ను రద్దుచేసి యుద్ధ కాల మంత్రివరం ఏర్పడేలా చూడాలని వారి మతన ప్రణాళికాబద్ధమైన అర్థికవిధానాన్ని భగ్నం చేయాలని వారి లక్ష్యం ఇవన్నీ సాగకపోతే దేశరక్షణ దెబ్బతినేలా చూడాలని కూడా వారి కుతంత్రం

వీటిని ప్రతిఘటించి నవచైతన్యంతో బలియమైన ప్రజా సమీకరణ సాగించడానికి ప్రజాతంత్ర శక్తులన్నీ సమైక్యంగానూ మహోధృతంగానూ వ్యవహరించవలసిన క్లిష్టసమయ మిది అటువంటప్పుడు దేశాన్ని దేశం చేపట్టిన ఈ మూల విధానాలనూ చెక్కుచెదరకుండా కాపాడాలని అందోళనపడుతున్న కమ్యూనిస్టు నాయకుల్ని జైళ్ళలో పెట్టడం అర్థంలేని పని

ఇది అభివృద్ధి నిరోధకులకు పండుగయితే కావచ్చు గాని దేశాభ్యుదయంకాంక్షించే ప్రజాస్వామ్యవాదులు మాత్రం క్షణకాలం కూడా అమోదించడానికి వీల్లేనిది

ప్రజానీకంలో దేశాన్ని రక్షించుకోవాలన్న దీక్ష ప్రజ్వలింపజేయడం యుద్ధరంగం వెనుక పంటలు బాగా పండించడం పరిశ్రమల్లో అధికంగా ఉత్పత్తి చేయడం విరివిగా రక్షణనిధి సేకరించడం — ఈ కర్తవ్యాలన్నీ జయప్రదంగా నెరవేర్చడానికి ప్రజాసేవే జీవిత లక్ష్యంగా ప్రజలలో పనిచేస్తూ ప్రజాభిమానం చూరగొన్న కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయటం అవసరం

ముఖ్యంగా మన ఆంధ్రదేశంలో భూస్వామ్య వర్గాలు స్వార్థపరవర్గాలూ ఉదారబుద్ధితో విరాళాలివ్వకుండా రక్షణ చర్యల పట్ల ఎటువంటి ఔదాసీన్యమూ వైముఖ్యమూ వెల్లడిస్తున్నారో ముఖ్య మంత్రితో సహా అందరికీ ప్రత్యక్షంగా అనుభవమైన విషయం అటి సందర్భంలో దేశ రక్షణకు సామాన్య ప్రజానీకాన్ని ఉత్తేజపర్చగల ప్రజా సేవకులను జైళలో నిర్బంధించడం ఎంత నష్టమో వేరే చెప్పనక్కరలేదు

ఈ విషయాలన్నీ వివరించి, కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదలచేయాలని అభ్యర్థించడంకోసం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వై వి కృష్ణారావు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి వద్దకు రాయబారం వెళగా ప్రభుత్వం ప్రతిఒక్క డిటెన్యూ విషయమూ పరిశీలించి ఎరయించదలచుకున్నట్టు ఆయన జవాబిచ్చారు

ఈ పరిశీలన పేరుతో కమ్యూనిస్టు నాయకుల్ని దీర్ఘ కాలం జైళ్ళలోబంధించడం సమర్థనీయం కాదు

దేశరక్షణకు భంగంకలిగించినట్లు స్పష్టమైన తార్కాణమూ రుజువూ లేనిదే ఏ ఒక్కరినీ భారత రక్షణ చట్టంక్రింద నిర్బంధించడం సముచితం కాజాలదు కేవలం పోలీసు నివేదికలపై అధార పడకుండా న్యాయమైన విచారణ జరిపితే డిటెన్యూలలో ఏఒక్కరూ అట్టి నేరం చేసినట్టు రుజువుకాదని మా నమ్మకం అంచేత ప్రభుత్వం కాలయాపన చేయకుండా కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ విడుదలచేసి దేశరక్షణ మరింత పటిష్టంగా జరిగేటట్టు చూడాలి

శ్రీ గద్దె లింగయ్యా నిర్యాణం

(1 వ పేజీ తరువాయి)

[illegible]లో దయానంద గ్రంథాలయం స్థాపించి [illegible] గ్రంథాలయంగా అభివృద్ధి చేయుటలో ప్రశంసనీయమైన కృషి చేశారు.

సోవియట్ సాహిత్యాన్ని తెలుగులోకి అందించిన ప్రథములలో లింగయ్యగారొకరు.

1935 లో "ప్రభ" అనే పక్షపత్రికను స్థాపించి అభివాద రాజకీయాలను ప్రచారం చేశారు. ఈ పత్రిక అప్పటి ప్రభుత్వ ఆగ్రహానికి గురియై నిషేధింపబడింది తర్వాత "నవయుగ" అనే పత్రికను నిర్వహించారు.

మాక్సింగోర్కీ వ్రాసిన "అమ్మ" మార్క్సు ఎంగెల్సులు వ్రాసిన మరికొన్ని గ్రంథాలను వారు తెలుగులో [illegible]

30 ఏళ్ళక్రితం అభ్యుదయ గ్రంథమండలి సంస్థాపించి, తెలుగులో విశ్వ సాహిత్యాన్ని, అనేక ఇతర రచనలనూ అందించారు

కాటంగాలో ఐరాస పనుపున షోంబే సైన్యాలను ఓడించి ఎలిజబెత్‌విలీ రేడియోస్టేషన్‌ను పట్టుకున్న తర్వాత తిరిగివస్తున్న భారత సేనలు

విద్యుచ్ఛక్తి శాఖలో రెండు సర్కిల్స్ రద్దు

ఇంజనీర్లతో సహా అనేక వందలమందికి నిరుద్యోగ ప్రమాదం

హైదరాబాద్, జనవరి 6

విద్యుచ్ఛక్తి శాఖలోని రెండు సర్కిల్స్‌ను రద్దుచేయడానికి ప్రభుత్వ నిర్ణయించడంవల్ల దాదాపు ఏడు సంవత్సరాలు సర్వీసుగల్గిన వారితో సహా వందలకొలది ఉద్యోగులకు, పనివారికి నిరుద్యోగ ప్రమాదం ఏర్పడినట్లు తెలుస్తుంది

ఈ విధంగా తగించబడ నున్న వారికి రిట్రెంచిమెంటు నోటీసు కూడా జారీ అయ్యాయి ఇంజనీర్లతో సహా అనేక మంది నిపుణులైన కార్మికులు కూడా రిట్రెంచి చేయబడిన వారిలో ఉన్నారు

ఈ రెండు సర్కిల్స్ నిర్మాణానికి అయిన కాలం, వ్యయం దృష్ట్యా వీటిని రద్దు చేయకూడదనీ అనేక నిర్మాణ కార్యక్రమాలు ముందున్నప్పుడు ఈ విధంగా నిపుణులైనవారిని తొలగించడం కూడదనీ, ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించబడింది దేశంలో ఒకప్రక్క అభివృద్ధి కార్యక్రమాలు అనేకం సాగుతున్న సమయంలో ఈవిధంగా రిట్రెంచి చేయడం చాలా విపరీత విషయమని ఇందులో తెలియజేశారు.

స్వల్పాదాయ వర్గాలకు వైద్య సదుపాయం

అందుకు సమగ్ర పథకం అవసరమని సుశీలానయ్యర్

వెల్లూరు, జనవరి 7

"ఆరోగ్యం వైద్యసదుపాయాలకు పరస్పర సంబంధం కలదనీ, స్వల్ప ఆదాయాలు కలవారికి మంచి వైద్య సౌకర్యాలు కలుగ చేయాలంటే, అందుకవసరమయిన ఒక సమగ్ర పథకం అవసరమని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డాక్టరు సుశీలానయ్యర్ నేడిక్కడ అన్నారు

క్రిస్టియన్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ఒక క్రొత్త విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రిణి ఇలా అన్నారు

"వ్యాధులనునయం చేయటానికి, వాటిని రాకుండా నివారించడానికి కృషి జరగాలి అందుకు ఈ రెండు విభాగాలమధ్య మంచి సమన్వయం అవసరం గాని ఈ రెండింటిని వేరు వేరు భాగాలుగా మాడరాదు ముఖ్యంగా రోగాలు రాకుండా నివారణకు అధిక ప్రాధాన్య ఇవ్వాలి !"

మానసిక వ్యాధుల ట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని అదే సమయంలో మెడి ఆపరేషన్ కు సంబంధించిన విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలిసికోవడానికి వీలుగా కోర్సులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలి, వైద్యవిజ్ఞానశాస్త్రం త్వరితంగా ఎంతో వేగంతో అభివృద్ధి చెందుతున్న ఈ రోజులలో అటువంటి కోర్సులు చాలా అవసర

తర్వాత విదేశాంగవ్యవహారాల శాఖా ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ మాట్లాడుతూ వైద్యం ఆరోగ్య విద్యకు ఒక సమగ్రపథక ఉండటం చాలా అవసరం అన్నారు దేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్యులూ అంతా కలిసి పనిచేయుట పట్ల ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేసారు

గెరిలా పోరాటానికి షోంబే ఏర్పాటు

ఎలిజబెత్‌విల్లీ జనవరి 7

ఐక్యరాజ్య సమితితో గెరిల్లా పోరాటం సాగించేటందుకుగాను షోంబే తన సైనిక సర్వాధికారిని కలుసుకున్నాడని కాటంగా ప్రభుత్వం గతరాత్రి ప్రకటించింది.

బలూబా తెగ నాయకుడు కాసంగో నియుంబోను షోంబే కలుసుకున్నాడు. అతనిక్రింద రెండు, మూడు వేలమధ్య సైనికులున్నారు.

రక్షణనిధి వసూళ్ల కృషిపై కలెక్టర్ వివరణ

జిల్లాపరిషత్ సమావేశంలో

గుంటూరు, జనవరి 8

గుంటూరు జిల్లా పరిషత్ సమావేశం నిన్న సాయంత్రం శ్రీ కాసు వెంగళరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైంది

ప్రారంభంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు యిటీవల మరణించిన కాటూరి వెంకటేశ్వరరావు మల్లంపల్లి సోమశేఖరశర్మగార్ల మరణానికి సానుభూతి తెల్పుతూ ప్రవేశపెటిన తీర్మానాన్ని సభ్యులంతా రెండు నిమిషాలు మౌనంగా నిలబడి ఆమోదించారు.

తర్వాత జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ ప్రసంగిస్తూ, జనవరి 26 నాటికి, జిల్లాకు నిర్ణయించబడిన ఒక కోటి రక్షణనిధి వసూళ్ళ సందర్భంగా కనీసం రు 50 లక్షల నిధి సేకరణ పూర్తి చేయుటకు అన్ని స్థాయిలలోను కృషి జరగాలన్నారు. ధాన్యం పొగాకు మిర్చి మొదలైన దినుసులు యిచ్చేవారివద్దనుంచి కూడా అవి వసూలు చేసి విక్రయించి రక్షణనిధికి జమ కటవలసి దిగా ఆయన చెప్పారు ఈ సందర్భంలో మొత్తానికి ఎది రూపాయలు ద్వారా నిధి వసూలు చేయవచ్చునని సూచించారు అయిదు రూపాయలకు తక్కువగాని మొత్తాలకు ప్రభుత్వ అచ్చు రశీదులు యివ్వవలసిందిగా చెప్పారు అంతకు తక్కువైన మొత్తాలకు మామూలు కాగితంపై రశీదులు ఇచ్చి [illegible] సేవింగ్సు బ్యాంకు రశీదులు పొందవచ్చునన్నారు

ఇంకా యిలా అన్నారు:

"అధికోత్పత్తికి ప్రాధాన్యం ఇస్తున్న దృష్ట్యా మైనర్ ఇరిగేషన్ నూతులు మొదలైన వాటికి ప్రభుత్వం కేటాయించిన మొత్తాలను జిల్లాలో మురిగిపోకుండా శ్రద్ధ తీసుకోవాలి మార్చి 31 లోగా వాటిని తప్పకుండా వినియోగించుకొనేలా చూడాలి ఈ విషయంలో అధికార, అనధికారులంతా సహకరించి పనిచేయాలి

గ్రామాలలో వాలంటీరు సిబ్బంది ఏర్పాటు చేయాలి గ్రామ స్థాయిలో రక్షణ శ్రామిక కోశాలు (డిఫెన్సు లేబర్ బ్యాంకు) యేర్పాటు చేయాలి వాలంటీరు దళానికి దళాధిపతులను నిర్ణయించి, వారికి యీ నెల 19 నుంచీ 24 వరకూ తర్ఫీదు యివ్వబడుతుంది. జిల్లా అంతటిలోనూ యీ ప్రాథమిక యేర్పాటన్నీ 17 వ తేదీకే పూర్తికావాలి రక్షణనిధికి జిల్లాలో యింతవరకూ బంగారం గాక నగదు 15 లక్షలు వసూలైంది

తర్వాత బాపట్ల సమితి ఏరియాలోను మరికొన్ని యితరచోట్లా, రక్షణనిధి వసూళ్ళ సందర్భంలో కొందరు వ్యక్తులు ఖచ్చితంగా "రక్షణనిధికి విరాళాలివ్వడం మా అభిమతానికి విరుద్ధ' మని బహిరంగముగా మాట్లాడుతున్న విషయాలు అధ్యక్షుని దృష్టికి తీసుకొని రాబడాయి అధ్యక్షుడీ విషయమై కలెక్టరుతో సంప్రదించి తగు చర్యలు తీసుకోబడతాయని చెబుతూ నర్సారావుపేట ప్రాంతంలో తామెదుర్కొన్న ఒక సంఘటనను యిక్కడివిధంగా తెలియజేశారు:

"నాల్గులక్షల రూపాయల ఆస్తిపరుడైన ఒక కలప వ్యాపారస్తునివద్దకు మేము రక్షణనిధికై వెళ్ళుతున్న విషయం గ్రహించిన ఆ యజమాని, తన గుమాస్తాలపై విడిచిపెట్టి వెళ్ళిపోయాడు మేముకొట్టు వద్దకు వెళ్ళగానే యజమాని లేని గుమాస్తాలు సమాధానం చెప్పారు. జరిగిన యదార్థాన్ని గ్రహించిన మేము, ఆ కొట్టువద్ద ఒక పోలీసు కానిస్టేబులును కాపలావుంచి, యజమాని వచ్చేదాకా, గుమాస్తాలు కూడా బైట వుండవలసిందిగాచెప్పి వెళ్ళిపోయాము అప్పుడు మమ్మల్ని వెతుక్కుంటూ యజమాని వచ్చాడు" కాబట్టి, యిటి విషయాలను గురించి జిల్లాకలెక్టరుతో సంప్రదిస్తామని అధ్యక్షుడు శ్రీ వెంగళరెడ్డిగారన్నారు

అధికార్ల వసూలు చేస్తున్న మొత్తాలు కూడా ఆయా ప్రాంతాలకు సంబంధించిన రక్షణ కమిటీలు వసూలు చేసినట్టే పరిగణింపబడతాయని చెప్పారు

మ్యూనిసిపల్ స్పెషల్ ఫీజు నిల్వ మొత్తాలను రక్షణనిధికి జమకట్టే విషయంలో, ఆయా పాఠశాలల అవసరాలను దృష్టిలోకి తీసుకోవాలన్నారు ఈ విషయంలో నిర్బంధం వాంఛనీయంగాదనే అభిప్రాయాన్ని అధ్యక్షులు వ్యక్తపర్చారు. (వి వి)

శ్రీమతి సిరిమావో భారత దేశానికి 10 వ తేదీన రాక

న్యూఢిల్లీ జనవరి 7

కొలంబోలో సమావేశమైన ఆరు తటస్థ రాజ్యాల ప్రతినిధిగా సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే జనవరి 10వ తేదీన ఇక్కడకు వస్తున్నారు భారతదేశంలో ఆమె నాలుగురోజులుంటారు.

కొలంబో సమావేశం చేసిన ప్రతిపాదనలను భారత ప్రభుత్వానికి ఆమె వివరిస్తారు

శ్రీమతి బండారనాయకే పెకింగ్‌ను సందర్శించి వస్తున్నందున కొలంబో ప్రతిపాదనలపై చైనా వైఖరి ఏమిటో భారత ప్రభుత్వానికి విశదీకరించవచ్చు

భారత ప్రభుత్వంతో సంభాషణలలో సిరిమావోకు సహాయపడేందుకు ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీ సాబ్రీ, ఘనా న్యాయశాఖామంత్రి ఒఫోరిఅట్టా భారతదేశానికి వస్తారు శ్రీ సాబ్రీ జనవరి 12 న ఇక్కడకు వస్తున్నారు

శ్రీయుతులు సాబ్రీ, అట్టా కొలంబో సమావేశంలో తమ తమ దేశాల ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించారు

హాంగ్‌చౌలో మావోతో సిరిమావో, సుబాండ్రియో సంభాషణలు

పెకింగ్, జనవరి 7

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో సే టుంగ్ సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో, డాక్టర్ సుబాండ్రియోలతోనూ విడివిడిగా సమావేశమయారనీ, వారితో సుహృద్భావంతో సంభాషించారనీ నేటి రాత్రి ఇక్కడకు వార్త అందింది

ఆ సమావేశం ఎక్కడ జరిగిందో ఎప్పుడు జరిగిందో నవచైనా వార్తా సంస్థ తెలియజేయలేదు అయితే, ఇది హాంగ్‌చౌలో జరిగి వుండవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తాను పెకింగ్‌లో లేని సమయంలో ఎక్కువ భాగం మావో తూర్పు చైనాలోని ఈసుందరమైన ప్రదేశంలో గడుపుతుంటారట

చైనా ప్రధాని చౌ ఎన్ లైతోనూ, విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీతోను కలిసి శ్రీమతి సిరిమావో, సుబాండ్రియో శనివారం నాడు హాంగ్‌చౌ వెళ్ళారు

నిన్న షాంఘై వెళ్ళేముందు అక్కడ వారు ఒకరోజు గడిపారు

కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదించినట్లుభావించరాదు

రాయిటర్ విలేకరి కథనం

పెకింగ్, జనవరి 7

భారత చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించటానికి [illegible] కొలంబో సమావేశ ప్రతిపాదనలకు ప్రభుత్వంసుముఖంగానే వున్నప్పటికీ ప్రస్తుతానికి తన అభిప్రాయాన్ని బహిరంగం చేయట జరగదని పెకింగ్‌లోని రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నాడు రాయిటర్ విలేకరి కథనం ఇది

శ్రీమతి బండారనాయకే ఢిల్లీ పర్యటన పూర్తిఅయి తన పర్యటన ఫలిత మీరెండు ప్రభుత్వాలకు కొలంబో సభలో పాల్గొన్న ఆరు రాజ్యాల ప్రభుత్వాలు తెలియచేసే వరకూ తమ ప్రతిపాదనలకు చైనావారి సమాధానం ఏమిటో బహిరంగపర్చరు

చైనా వారి సుముఖత" అన్నది మొత్తం మీద చైనా వైఖరినే తెలియజేస్తుంది గాని ఆ ప్రతిపాదనల్ని యథాతథంగా చైనా వారు అంగీకరించినట్లు అర్థం చేసుకోనవసరం లేదు

శ్రీమతి బండారనాయకే పెకింగ్ ఢిల్లీ చర్చలు ముగిసిన తర్వాత కొలంబోలో పాల్గొన్న రాజ్యాలు తిరిగి సమావేశమయి కొత్త ప్రతిపాదనల్ని రూపొందించొచ్చు, అయితే, కొలంబో ప్రతిపాదనలు, ఉభయప్రభుత్వాల సమాధానాలూ చాలాకాలం రహస్యంగానే వుంచే అవకాశం వుందని ఇక్కడ అభిజ్ఞులు భావిస్తున్నారు

అన్ని రాష్ట్రాల్లోను ఒకేరకమైన అమ్మకం పన్ను

ఆంధ్ర వాణిజ్యమండలి అభిప్రాయం

మద్రాసు జనవరి 7

అన్ని రాష్ట్రాలలోనూ అమ్మకం పన్ను విధానంలో ఒకే పద్ధతి వుండడం నేడు మరింత అవసరమైందని' ఆంధ్ర వాణిజ్య మండలి నేడిక్కడ తన అభిప్రాయం వెలిబుచ్చింది

ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకం పన్ను విధాన పునఃపరిశీలనకు డాక్టర్ లోకనాథన్ ఇచ్చిన ప్రశ్నావళికి ఆంధ్ర వాణిజ్య మండలి మెమోరాండం తయారు చేసింది ఈ మెమోరాండంలో ఈవిధంగా వుంది అన్ని రాష్ట్రాలలోనూ 7 శాతం చొప్పున ఒకేసారి పన్ను విధింపు ఉండే వస్తువులజాబితా మావద్దవుంది. అదేవిధంగా అన్ని రాష్ట్రాలలోనూ 2 శాతానికి మించకుండా ఒకేసారి పన్ను విధింపు ఉండే 'ప్రకటిత సరకుల' జాబితా మరొకటి కూడా యీ పద్ధతిలో వుండాలి ఎంచ దారం, పొగాకు అమ్మకం పన్ను నుండి మినహాయించబడ్డాయి

పైన తెల్పిన ఒకే పద్ధతి పన్ను విధింపు పద్ధతిని కొనసాగించబడటమేగాక, తతిమ్మా వస్తువులకూ ఈ పద్ధతిని వర్తింపచేయాలని వాణిజ్యమండలి కోరింది.

దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు

ఒకటి చైనాదురాక్రమణ, రెండు దేశదారిద్ర్యం అని శ్రీ నెహ్రూ

అలహాబాద్, జనవరి 7

దేశం ఎదుర్కొంటున్న పెనుసమస్యలు పరిష్కరించటంలో స్త్రీలు తోడ్పడాలని స్వరాజ్యభవన్‌లో జరిగిన మహిళాసభలో ఉపన్యసిస్తూ ప్రధాని నెహ్రూ నేడన్నారు

దేశం నేడు రెండు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటూంది. ఒకటి చైనా దురాక్రమణ రెండు దేశదారిద్ర్యం, నిరక్షరాస్యత దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించడంలో నిమగ్నమై యున్న సమయంలో దేశంమీద చైనా దండయాత్ర చేసింది. భారత దేశం చైనా దురాక్రమణను ఎదుర్కొంటూనే ఆర్థిక కార్యక్రమాన్ని కొనసాగించా చైనాదండయాత్రమూలంగా మన ఆర్థికఅభివృద్ధిని వదులుకోం ఈ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని వదులుకొన్నటయితే మనం బలహీనులవుతాం శత్రువును ఎదుర్కొనలేం అందుచేత ఈ రెండు కార్యక్రమాలను ఒకేసారి కొనసాగించాలి' అని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

వైరియుల దురాక్రమణ ఫలితంగా తమ విభేదాలను మరచి ప్రజలందరూ ఏకత్రాటిపై నిలబడ్డారు దేశ మొత్తం తమ వెనుక ఉన్నదని తెలిస్తే మన సైనికులు శత్రువును వీరోచితంగా ఎదుర్కొంటారు."

"స్వాతంత్ర్యం పొందిన తర్వాత ప్రజల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించింది పొలాలలో ఫ్యాక్టరీలలో ఉత్పత్తి పెంచడం ద్వారా మాత్రమే ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయగల

ప్రస్తుత ఎటువంటి పోరాటం భారత చైనా సరిహద్దుమీద కొనసాగటంలేదు కాని మన యుద్ధ ప్రయత్నాలను సడలించరాదు

చైనీయుల దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన జాతీయ ఐక్యత కొనసాగుతుందనే ఆశను ప్రధాని నెహ్రూ వ్యక్తపరచారు అందుచేత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ద్వారా దేశాన్ని బలోపేతం చేయవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి యువజనసభలో శ్రీ నెహ్రూ

ఈ రోజే ప్రధాని నెహ్రూ విద్యార్థి యువజనసభలోకూడ ఉపన్యసించారు. సృజనాత్మకశక్తిని పెంచుకోవలసిందిగాను, ఆలోచనా విధానాన్ని మార్చుకోవలసిందిగాను శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు

"ప్రపంచం నేడు త్వరితంగా మార్పు చెందుతూంది ఇది శాస్త్రము సాంకేతిక విద్యాదశ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి లేకుండ ఏ దేశము అభివృద్ధి చెందదు.

ప్రపంచంలో పెద్ద విప్లవ, పారిశ్రామిక విప్లవం ఈ విప్లవం ప్రస్తుతం భారత దేశంలో జరుగుతూంది. జీవిత విధానాన్ని పారిశ్రామిక విప్లవ మార్చి వుంది ఇప్పుడు అణువిప్లవం కూడా ప్రారంభమయింది ఈ విప్లవాలన్నిటి వెనుక శాస్త్రము, సాంకేతిక విద్యా ఉన్నవి

భారతదేశం ఎక్కువమంది శాస్త్రజ్ఞులను తయారు చేయాలి వీరే దేశంలో ఆర్థిక విప్లవాన్ని తీసుకురాగలుగుతారు" అని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు

ఆచార్యవినోబాభావే చెప్పినట్టు ఇది మత రాజకీయుల కాలం కాదు ఇది శాస్త్రం, ఆధ్యాత్మిక కాలం అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఒక బాలిక తన చెవి లోలకులను రక్షణనిధికిగాను శ్రీ నెహ్రూకు సమర్పించింది మరొక బాలిక బంగారపు ఉంగరాన్ని ఇచ్చింది.

పశ్చిమ బెంగాల్ పేరును 'బెంగాల్‌గా మార్చటానికి రాష్ట్ర ప్రభుత్వం ఇష్టపడుతున్నదని ముఖ్యమంత్రి పి. సి. సేన్ శాసనమండలిలో అన్నారు.

9 వ సాహిత్య వారోత్సవం

ఫిబ్రవరి 2 నుండి 9 వరకు

రాష్ట్రకమ్యూనిస్టుసమితి కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం పార్టీ కమిటీలకు, సభ్యులకు సానుభూతిపరులకు 9వ సాహిత్య వారోత్సవ సందర్భాన విజ్ఞప్తిచేస్తూ ఈ క్రింది ప్రకటన చేసింది

గత ఎనిమిది సంవత్సరాలుగా మన రాష్ట్రంలో నవంబరు మాసంలో సాహిత్యవారోత్సవం జరుపుతూ వున్నాం ఈ వారోత్సవం ప్రజలకు అభ్యుదయసాహిత్యాన్ని అందించడానికి ఎంతో తోడ్పడుతూ వుంది సంప్రదాయ సిద్ధంగా నవంబరులో జరుపుతున్న వారోత్సవాన్ని క్రిందటి సంవత్సర మనదేశ సరిహద్దులలో చైనా దురాక్రమణవల యేర్పడ్డ అత్యవసర పరిస్థితులవల్ల జరుపలేకపోయాం డిసెంబరు 17 నుండి 19 వరకూ హైదరాబాదులో సమావేశమైన ప్రదేశ్ కార్యవర్గం ఫిబ్రవరి 2 నుండి 9 వరకూ సాహిత్యవారోత్సవం జరపాలనీ యీ వారోత్సవాన్ని ఒక ముఖ్యమైన రాజకీయనిర్మాణబాధ్యతగా తీసుకొని పెద్దయెత్తున సాహిత్యాన్ని అమ్మాలనీ నిర్ణయంచేసింది

ఈ వారోత్సవంకొరకు విశాలాంధ్ర ప్రచురణాలయంవారు కొన్ని పుస్తకాలధరలు తగ్గిస్తున్నారు మరికొన్ని పుస్తకాలను సెట్లుగాపెట్టి తక్కువధరలకు యివ్వబోతున్నారు రాష్ట్రంమొత్తం పైన 8 కేంద్రాలలో - విశాఖపట్నం రాజమండ్రి మార్టేరు గుంటూరు గుంతకల్లు హైదరాబాదు వరంగల్ నల్గొండ [illegible] - కేంద్రాలనుతెరచి అవసరమైన పుస్తకాల స్టాకులను పెట్టడానికి నిర్ణయించారు

జిల్లా కమిటీలు బ్లాక్‌కమిటీలు తమతమ ప్రాంతాలలో పుస్తకాలు అమ్మడానికి అవసరమైన దళాలనూ వ్యక్తులనూ ఏర్పాటు చేయాలి ఈ సాహిత్య వారోత్సవనిర్మాణ బాధ్యతలను చూడటానికి ప్రతిజిల్లా కార్యవర్గం ఒక ముఖ్యబాధ్యుని కేటాయించాలి

సాహిత్యంఅమ్మే కమిటీలన్నింటికి విశాలాంధ్ర ప్రచురణాలయం పుస్తకవ్యాపారులకు యిచ్చినపద్ధతిలో కమీషన్ యిస్తుంది అయితే యే కమిటీకికూడా అరువుపద్ధతిని మాత్రం పుస్తకాలు యివ్వబడవు అందుచే యిప్పటినుండే కమిటీలు తమప్రాంతాలకు అవసరమయిన పెట్టుబడిని సేకరించుకోవాలి

ప్రతిజిల్లాలోనూ అందరికంటె యెక్కువ అమ్మిన దళానికి రు 50 ల సెట్టును రాష్ట్రంలో యెక్కువఅమ్మిన జిల్లాకమిటీకి రు 100 ల సెట్టును ఉచితంగా యిస్తామని ప్రచురణాలయంవారు మాకు తెలియజేశారు

పార్టీ కమిటీలూ సభ్యులూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని విప్లవ దీక్షతో పోటీబడి ఎక్కువగా అమ్మడానికి కృషి చేస్తారనీ ఈ వారోత్సవాన్ని జయప్రదం చేస్తారనీ ప్రదేశ్ కార్యవర్గం ఆశిస్తోంది

కార్యవర్గం,
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి

పంజాబులో 5 గురు కమ్యూనిస్టులఅరెస్టు

చండీఘర్, జనవరి 7

భారత దేశరక్షణ చట్టంక్రింద పంజాబులో నేడు 5 గురు కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారు. అందులో ఒకరు పాటియాలా జిల్లాకు, నల్గురు జలంధర్ జిల్లాకు చెందినవారు.

అరెస్టయిన వారి పేర్లు యివి:

ప్రేమచంద్ భరద్వాజ్ (పాటియాలా) రాజేంద్రసింగ్, చానన్‌సింగ్ స్వర్ణసింగ్, జగ్తార్‌సింగ్ (జలంధర్ జిల్లా)

ఈ ఐదుగురితో పంజాబులో మొత్తం అరెస్టయిన కమ్యూనిస్టుల సంఖ్య 54

ప్రధాని నెహ్రూ విదేశ విద్యార్థులతో సంభాషణలు

అలహాబాద్ జనవరి 7

ప్రధాని నెహ్రూ ఆనందభవన్‌లో అలహాబాద్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న విదేశవిద్యార్థులను నేడు కలుసుకొన్నారు ప్రస్తుత పరిస్థితిని గూర్చి, దేశచారిత్రక, సంస్కృతిక ఘటనలను గూర్చి విద్యార్థులు అనేక ప్రశ్నలను అడిగారు.

ప్రస్తుత పరిస్థితిలో భారత దేశానికి ఏవిధంగా తాము సహాయం చేయగలం అని మలయానుండి వచ్చిన విద్యార్థి ప్రధాని నెహ్రూని అడిగారు

ప్రధాని నెహ్రూ సమాధానం చెప్తూ నిర్ణయించుకోవలసినది వారేనని ఏదైనా సహాయం చేయగల్గుతారని వారు భావిస్తే చేయగలవచ్చని అన్నారు

మరొక ప్రశ్నకు సమాధానం చెపుతూ భారతదేశంలో జీవితం మారుతూందని, దేశం పారిశ్రామిక సమాజంగా మారుతూందని ప్రధానిఅన్నారు. విద్య విస్తృతమవుతూంది దేశంలో మూలమూలలా పాఠశాలలు తెరుస్తున్నారు. గ్రామీణప్రాంతంలో విప్లవాత్మక మార్పులొస్తున్నాయి అని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు మరొక ప్రశ్నకు సమాధానం యిస్తూ దేశంలో కొన్ని ప్రాంతాలలో ఉండే ప్రజలు మిగతా ప్రాంతాలలో ఉండేవారికంటె ఎక్కువ ఉద్రేకపరులని, అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో తెలివితేటలు గలవారు, మరికొన్ని ప్రాంతాలలో దేహదార్ఢ్యంగల వారు ఉన్నారని ప్రధాని అన్నారు.

ఎన్నికైనమున్సిపల్ కౌన్సిల్‌ను తూలనాడుతూ ఖమ్మంలో మునిసిపల్ మంత్రి ప్రసంగం

ఖమ్మం జనవరి 6

తమకు పౌరసన్మానం జరిపిన ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్‌కు జవాబిస్తూ ఇలాంటివారిని ఎందుకు ఎన్నుకొన్నారు? ఇక ముందైనా ఇలాంటి పనిని చేయవద్దు అని అర్థంవచ్చేలా సర్వగర్వంగా ప్రజలను మున్సిపల్ కౌన్సిల్ పైకి రెచ్చగొడుతూ మున్సిపల్ శాఖా మంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్యగారు ఖమ్మంలో అనుచితమయిన ప్రసంగం చేశారు అంతేగాక కౌన్సిల్ పై మున్సిపల్ కమిషనర్‌ను కూడా ఆయన ఉసిగొల్పారు

జనవరి 6 వ తేదీన ఖమ్మం పట్టణ పురపాలక సంఘం మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారికి పౌర సన్మానం జరిపింది మంత్రి పౌర సన్మానానికి సమాధానమిస్తూ ఖమ్మం మున్సిపల్ పరిపాలన లాంటి అధ్వాన పరిపాలనను తాను ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద చూడలేదనీ, మున్సిపల్ ఛైర్మన్‌గా చాలా కాలం గడించిన అనుభవ దృష్ట్యా తానీ విషయం చెప్పుతున్నానని అన్నారు. దీనికి ఉదాహరణ యిస్తూ 2 సంవత్సరాలనాడు మంచినీటి రిజర్వాయరు నిర్మాణానికై 3 లక్షల రూపాయలు మంజూరయినదని, కాని నేటివరకు మున్సిపల్ పరిపాలకులు దీని నిర్మాణాన్ని పూర్తిచేయించలేదని, కాబట్టి దీన్ని బట్టియే నా పెళ్ళి పరిపాలన యెలావుందో మీరే అర్థం చేసుకోవచ్చు, అని సభికులనుద్దేశించి అన్నారు.

ఛైర్మన్ జవాబు

మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు దీనికి తమతుది పలుకులలో సమాధానమిస్తూ, మంజూరైన మొత్తం మొదటిదఫా 2 లక్షలు మాత్రమే నని, తరువాత రెండు నెలల క్రితమే మరొక మూడులక్షలు మున్సిపాలిటీకి రాష్ట్రప్రభుత్వంనుండి అందినవనీ ఈ మొత్తాలను వాటర్ వర్క్సు నిర్మాణశాఖకు అందజేసి పని సాగిస్తున్నారనీ, అన్నారు. అయినప్పటికీ, రిజర్వాయరు నిర్మాణం వాటర్ వర్క్సుశాఖవారే నిర్మించాలనీ, దీని బాధ్యత ప్రభుత్వమే వహించవలసివుంటున్నదనీ తెలిపారు దీనితోపాటు రోడ్డు నిర్మాణాలు భవన నిర్మాణాలకు యిచ్చిన అప్పులు వినియోగం కాలేదని మంత్రి ఆరోపణ చేసినవిషయం ప్రస్తావించి వీటికి ప్రభుత్వ శాఖలలోవుండే అనవసరపు సాంకేతిక యిబ్బందులు, క్రిందనుండి పైవరకు ప్రభుత్వంలోవున్న రెడ్ టేపిజం మంత్రికి తెలియనిది కాదన్నారు

రక్షణనిధికి 6,615 గ్రాముల బంగారం

సురావ్ బహిరంగసభలో ప్రధానికి సమర్పణ

అలహాబాద్, జనవరి 6

జాతీయ రక్షణనిధికి 6,615 గ్రాముల బరువుగల బంగారాన్ని ప్రధాని నెహ్రూకు యువ. కార్మిక ఉపమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున యిచ్చారు

సురావ్‌లో జరిగిన బహిరంగసభలో యిది సమర్పించబడింది 1500 రూపాయలను కూడా ఆయన ప్రధానికి సమర్పించారు. చేనేతసంఘం వారు ప్రధానికి 101 రూపాయలను రక్షణ నిధిక్రింద సమర్పించారు

పాకిస్తాన్ దృక్పథ వివరణకు మంత్రుల పర్యటన

కరాచీ జనవరి 7

వివిధ అంతర్జాతీయ సమస్యల పాకిస్తాన్ దృక్పథాన్ని వివరించే దృష్టితో ఇద్దరు పాకిస్తాన్ మంత్రులు చాల దేశాలు పర్యటించనున్నారు.

సమాచార శాఖామంత్రి ఫజల్ ఖాదిర్ చౌధురి అమెరికా, మధ్యప్రాచ్యదేశాలూ, వాణిజ్య మంత్రి వహీదుజమాన్ ఆగ్నేసియా దేశాలు పర్యటిస్తారు.

చౌధురి ఈ విషయాన్ని వెల్లడిచేస్తూ పాకిస్తాన విదేశాంగశాఖ కార్యదర్శి దెహ్లవీ ప్రస్తుతం విదేశాల్లో సాగిచే పర్యటన, తాము చేయబోయే పర్యటనల్లో భాగమే నన్నారు.

(దెహ్లవీ నిన్న లండన్ చేరుకొన్నారు భారత-చైనా వివాదం గురించీ కాశ్మీరు సమస్యపై తాజా పరిణామాలను గురించీ, బ్రిటిషు అధికారులకు పాకిస్తాన్ వైఖరిని వివరిస్తారని ఆయన చెప్పారు.)

చౌధురి కూడా ఇటీవల యూరపు పర్యటించారు ఎట్టి షరతులూ లేకుండా ఉండే పద్ధతిపై అన్ని దేశాలనుండి ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అపేక్షించడం కూడా కేంద్రమంత్రుల పర్యటన ఉద్దేశ్యమని ఆయన చెప్పారు.

కాశ్మీరు సమస్యపై భారతదేశం పాకిస్తాన్‌తో "చివరకు ఒప్పందానికి వచ్చేట్టు" ప్రపంచ ప్రజాభిప్రాయం చేస్తుందన్నా రాయన.

భారతదేశం పాశ్చాత్య దేశాలనుండి ఆయుధాలను సంపాదించడం కోసం చైనాతో "పోరు" సాగిస్తోందని ఆయన అన్నారు.

దక్షిణ రంజీ ట్రోఫీ పోటీల్లో మైసూరు కేరళ జట్టును 175 పరుగుల తేడాతో ఓడించింది.

షోంబేకు పోర్చుగీసు సహాయం

అబద్ధమని పోర్చుగీసు అధికారి బుకాయింపు

లిస్బన్, జనవరి 7

ఐక్యరాజ్య సమితి సేనలను కోల్వెజీలో ఎదిరించడానికి గాను షోంబేకు అంగోలాలోవున్న పోర్చుగీసు అధికారులు సహాయం చేస్తున్నట్లు కాటంగా మంత్రివర్గం చెప్పినట్లుగా కోల్వెజీలో ఒక వార్త ప్రచురితమైంది. ఆ వార్త నిజం కాదని పోర్చుగీస్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

కాటంగా కిరాయి సైనికులు అంగోలానుండి మందుగుండు, ఆయుధాలూ, పెట్రోలుతో కూడిన ఒక రైలును తెచ్చారని కాటంగా మంత్రివర్గంద్వారా తెలిసినట్లుకూడా ఆవార్తలో వుంది

ఈ వార్తలో గల విషయాలన్నీ ఎరాబద్ధమని పోర్చుగీస్ విదేశాంగ ప్రతినిధి అన్నాడు

వాషింగ్టన్‌లో గల పోర్చుగీస్ ఎంబసీ ప్రతినిధి ఈ వార్తను ఇప్పటికే ఖండించారని ఆయనన్నాడు

క్యూబానుండి రష్యారాకెట్ల తొలగింపు అమెరికాకు విజయంకాదని ఐసెన్‌హోవర్

వాషింగ్టన్, జనవరి 7

"క్యూబానుండి సోవియట్ రాకెట్లను తొలగించడం మనకు (అమెరికాకు) విజయమేమీ కాదు అది అంతిమ పరిష్కారం కూడా కాదు అని అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, యునైటెడ్ స్టేట్స్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు అనే ప్రముఖ వారపత్రికకు యిచ్చిన ఒక ఇంటర్వ్యూలో అన్నారు

అబ్బాయీ మమ్మల్ని మరింత విసిగించకు ఇక ఓపిక లేదు అని ఇదివరలో (కాస్ట్రోతో) చెప్పడం మాత్రం జరిగిందని ఆయన అన్నారు.

"అయినా మన పొరుగింటికి కాస్ట్రో ఉన్నాడు - కమ్యూనిజమూ ఉన్నద న్నారు.

కెన్నెడీ ప్రభుత్వం ఆ సందర్భంలో యుద్ధమూ అంచువరకూ వెళ్ళడాన్ని ఐసెన్‌హోవర్ ఈ ఇంటర్వ్యూలో సమర్థించారు.

"గట్టిగా ఉన్నామని ప్రజలకు తెలియజేయడానికి ఆ తరవరకూ వెళ్ళాలి. గట్టిగా ఉంటే మనం యుద్ధం నుండి తప్పించుకోగలము న్నారు.

చైనాదాడి ఫలితంగా భారతదేశ తన తటస్థ వైఖరిని మరచిపోతున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

మాస్కో నుండి హవానాకు ఏకాయెకి విమాన సర్వీసు

మాస్కో, జనవరి 7

ప్రపంచంలోకెల్లా ఏకాయెకిగా ఎక్కువదూరం ప్రయాణం చేసే విమాన సర్వీసు ప్రారంభోత్సవ చిహ్నంగా, సోవియట్ రష్యా టియు 114 విమానం, నేడు మాస్కోనుంచి హవానాకు బయల్దేరింది సోవియట్ యూనియన్ క్యూబాలమధ్య ఈ విమాన సర్వీసు వారానికొకసారి జరుగుతుంది

రెండు దేశాల రాజధానీ నగరాలమధ్య నడిచే ఈ సోవియట్ విమానం 170 మంది ప్రయాణీకులను తీసుకెళ్తుంది ఏకాయెకిగా 7 వేల మైళ్ళు ప్రయాణం చేస్తుంది మాస్కోనుండి హవానా చేరుకోవడానికి 16 గం 50 నిలు, తిరుగు ప్రయాణం 14 గంలు పడుతుంది

ప్రణాళికా లక్ష్యాలను తగ్గించాలనడం బాధ్యతా రహితమని శ్రీ నందా

అహమదాబాద్ జనవరి 7

రక్షణ వ్యయానికై ప్రణాళికా లక్ష్యాలను తగ్గించి దిగుమతులు చేయాలనే మాటలు బాధ్యతా రహితమైనవని కేంద్ర కార్మికశాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఖండించారు

న్యూఢిల్లీ, జనవరి 7

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవ సందర్భంగా, ఆయన జన్మదినం అయిన జనవరి 17 గురువారంనాడు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

ఢిల్లీలో జనవరి 17 న

న్యూఢిల్లీ, జనవరి 7

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం న్యూఢిల్లీలో జనవరి 17 నుండి జరుగుతుందని నేడిక్కడ ప్రకటన వెలువడింది

యూరపులో నాలుగు వారాలు పర్యటించి, ఈ వారంలో భారతదేశం తిరిగి వచ్చిన పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఎ. డాంగే ఈ సమావేశంలో నివేదిక సమర్పిస్తారు.

గత కార్యవర్గ సమావేశం జరిగిన తర్వాత దేశంలో వచ్చిన రాజకీయ పరిణామాలను కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

పల్లెసీమల విద్యుచ్ఛక్తి పథకంపట్ల ప్రభుత్వ అశ్రద్ధ

నూరుకోట్లు అవసరమైన పథకానికి 9 కోట్లే కేటాయించగల్గామని విద్యుచ్ఛక్తి మంత్రి వెల్లడి

హైదరాబాద్, జనవరి 6

మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాన్ని విద్యుద్దీకరణ చేయాలంటే వందకోట్ల రూపాయలు పైచిలుకు కావాలని కాని మూడవ ప్రణాళికాకాలంలో రు 9 కోట్లు మాత్రమే తాము ఖర్చుపెట్టగలమనీ రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఇర్రిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ వెల్లడించారు

ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సమావేశంలో శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

గ్రామీణ ప్రాంతాల విద్యుద్దీకరణకు ప్రతి ప్రణాళికాకాలంలోనూ రు 25 కోట్లు కావాలి. ఈ పథకాన్ని పూర్తి చేయడానికి అటువంటివి కొన్ని ప్రణాళికాకాలాలు పడతాయి

తమవద్ద తక్కువ నిధులున్నాయనీ, అందువలన తాను ఢిల్లీ వెళ్ళి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విద్యుద్దీకరణకు ఎక్కువ నిధులను కేటాయించాలని కేంద్రాన్ని కోరుతానని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు ఈ విద్యుద్దీకరణవలన లఘు పరిశ్రమలభివృద్ధి చెందిస్తా యన్నారు

సీలేరు ప్రాజెక్టుపై ఒప్పందం కుదుర్చుకున్నందులకు, ఆయన ఆంధ్ర ఒరిస్సాల ముఖ్యమంత్రులను అభినందించారు కృష్ణా గోదావరి జలాల పంపకం విషయమైకూడా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ముఖాముఖి కూర్చొని పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

అత్యవసర పరిస్థితి ముగిసేవరకూ ఆగుదామనీ అప్పుడు అవసరమయితే, ఈ రెండు మహానదుల జలాలనూ పంచుకోవడంలో తగవు ఏర్పడదనీ శ్రీసుబ్బారెడ్డి అన్నారు 1951 ఒప్పందం ప్రకారము ఆంధ్రప్రదేశ్‌కు ఈ నదీజలాల్లో పూర్తివాటా రావలసివుందనీ కాని ఏవో చిన్న సర్దుబాట్లు చేసుకోవచ్చుననీ ఆయన అన్నారు

రక్షణ చట్టం క్రింద 7 గురు టీతోట పనివారల అరెస్టు

కలకత్తా, జనవరి 7

డార్జిలింగు జిల్లాలో ఒక టీతోటకు చెందిన ఏడుగురు పనివారలను భారత రక్షణ నిబంధనల కింద గత నెల రెండవ తారీఖున అరెస్టు చేసినట్లు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

మహారాష్ట్ర, రైల్వే జట్టుల ఆట డ్రా

బెంగుళూరు, జనవరి 7

బెంగుళూరులో జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సెమీఫైనల్సులో ఓడిపోయిన రైల్వే, మహారాష్ట్ర ఫుట్‌బాల్ జట్టులు నేడు ఆడాయి ఈ జట్లు చెరి ఒక గోలు చేశాయి దాంతో ఆట డ్రా అయింది

శ్రీ చెన్నారెడ్డి

హైదరాబాద్, జనవరి 7

ప్రణాళికా శాఖామంత్రి డాక్టర్ యమ్. చెన్నారెడ్డి జనవరి 10 వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి లింగంపల్లి వెళతారు అక్కడ అల్యూమినియమ్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరుపుతారు

అత్యవసరపరిస్థితి సాకుతో కాంగ్రెసు బలాన్ని పెంచుకునే యత్నం: కేరళ శాసనసభలో ప్రభుత్వంపై ప్రతిపక్ష సభ్యుల విమర్శ

త్రివేండ్రం, జనవరి 7

దేశరక్షణకృషి సాగించడంలో కేరళ కాంగ్రెసు ప్రభుత్వం పాక్షిక విధానాన్ని అనుసరిస్తోందని రాష్ట్ర శాసనసభలో గవర్నరు ప్రసంగంపై చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు

అత్యవసర పరిస్థితి ముసుగుక్రింద తన్ను తాను బలవత్తరం చేసుకోవడానికి గాను కాంగ్రెసుపార్టీ దేశరక్షణ సమితులలోనూ వాటికి సంబంధించిన సంఘాలలోనూ యితర రాజకీయపార్టీల వారికి సరైన ప్రాతినిధ్యం యివ్వడం లేదని కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి., ముస్లిం లీగు సభ్యులు విమర్శించారు.

అటువంటి విధానం, దేశరక్షణ ప్రయత్నాలను సరిగా సమీకరించడానికి తోడ్పడదని వారు వివరించారు

గవర్నరు ప్రసంగానికి అభివందనలు తెల్పుతూ కాంగ్రెసు సభ్యుడు పౌల్ మంజూకీన్ ప్రతిపాదన తెచ్చారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు ఎ. బాలన్ [illegible] ఆర్. యస్. [illegible] భార్గవన్ నేడు ప్రసంగించారు. వారు చైనాదురాక్రమణను ఖండించారు. దురాక్రమణదారులను తరిమి కొట్టేందుకు ప్రభుత్వం చేసే యత్నాలను కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపరిచిందని వారు చెప్పారు

ప్రతిపక్ష సభ్యులు అభివందన తీర్మానానికి వివిధ సవరణలు ప్రతిపాదించారు రక్షణ సంఘాల్లోనూ వాటికి సంబంధించిన సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలవారిని చేర్చుకోని సమస్య వుంది మద్యపాన నిషేధం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, భూసంబంధాల బిల్లును నిర్వీర్యం చేయడంవలన రాష్ట్రంలో ఏర్పడిన ఆర్థిక సమస్య కేరళలోని దగ్గర ఖనిజ ఫ్యాక్టరీల మూసివేత సమస్యలపై ప్రతిపక్ష సభ్యులు సవరణలు తెల్పారు

భారతదేశానికి ఆలీసాబ్రి

ఈ నెల 12 న రాక

న్యూఢిల్లీ జనవరి 7

ఐక్యఅరబ్బురిపబ్లిక్ ప్రధాని ఆలీసాబ్రి ఈ నెల 12 వ తారీఖున భారతదేశ వస్తారు భారత చైనా వివాద పరిష్కారానికి కొలంబో సమావేశ ప్రతిపాదనలను భారతప్రధాని నెహ్రూకు వివరించడానికి శ్రీమతి సిరిమావోతోపాటు, ఆలీసాబ్రీకూడా వస్తారు.

శ్రీమతి సిరిమావో జనవరి 10 వ తారీఖున ఇక్కడకు వస్తున్నారు ఆమె జనవరి 1 వరకూ వుంటారు

ఆలీసాబ్రీ జనవరి 14 వరకూ వుండి, తరువాత కైరో వెళ్ళిపోతారు.

జోర్డాన్‌లో పాకిస్తాన్ రాయబారిగా నియమితులైన ఫవాజ్ ఖాన్ నేడు అమ్మాన్ చేరుకున్నారు.

డిటెన్యూల విడుదలకై ముఖ్యమంత్రివద్దకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల రాయబారం.

కమ్యూనిస్టుల అరెస్టు రక్షణ కృషికి ఆటంకమని వివరణ

హైదరాబాద్, జనవరి 7

రాష్ట్రంలో డిటెన్యూలుగావున్న కమ్యూనిస్టులలో ప్రతిఒక్కరి విషయాన్ని పరిశీలించవలసిందిగా తాను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుని కోరాననీ ఈనెల పదిహేను ఆ ప్రాంతంలో పర్యటన నుండి తిరిగి వచ్చిన తరువాత తాను ఈ విషయం గురించి ఆలోచించి నిర్ణయిస్తాననీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు డిటెన్యూల విడుదల గురించి తనతో చర్చించడానికి వచ్చిన కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గంతో ఈవేళ అన్నారు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీయుతులు వై. వి. కృష్ణారావు, తిమ్మారెడ్డి సత్యనారాయణ గార్లు ఈ ప్రతినిధివర్గ సభ్యులు.

కొంతమంది డిటెన్యూలను తప్పకుండా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రతినిధి వర్గంలో చెప్పినట్లు తెలుస్తోంది కాని, ఎంతమందిని విడుదల చేసేదీ తెలుప నిరాకరించారు

డిటెన్యూల ఇంటర్వ్యూల విషయంలో, దగ్గర బంధువులకు మాత్రమే ఇంటర్వ్యూలు ఇవ్వాలనే పరిమితి అంతగా ఉండనక్కర లేదని ముఖ్యమంత్రి అంగీకరించారని శ్రీ రాజశేఖరరెడ్డిగారు తెలిపారు

డిటెన్యూల కుటుంబాలకు అలవెన్సులను గురించి వచ్చిన విజ్ఞప్తిని గురించి ప్రస్తావించి, ఒక్కొక్కరి విషయమూ ఆలోచించి ఈ విషయము తగునిర్ణయం చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు

ప్రతినిధి వర్గం మెమోరాండం

ముఖ్యమంత్రికి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం అందజేసిన మెమోరాండం పూర్తి పాఠం ఇలా ఉంది:

"ఆంధ్ర రాష్ట్రంలో మా పార్టీ, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నిర్ణయించిన విధానాన్ని అనుసరించి, దేశరక్షణను బలపరచడానికి పూర్తి సహాయాన్ని అందజేస్తూంది చైనా దురాక్రమణ విషయమై ప్రజలలో చైతన్యం కలిగించడం వారి శక్తిసామర్థ్యాల నన్నింటినీ అధికోత్పత్తికి మళ్ళించడం, యుద్ధరంగం వెనుక జరగవలసిన ప్రధానకృషి. ట్రేడ్ యూనియన్లలోనూ, గ్రామసీమల్లోనూ తన కార్యకలాపాలలో మా పార్టీ ఈ కర్తవ్య నిర్వహణకే తన సర్వశక్తులను కేంద్రీకరించింది మా పార్టీ సభ్యులు కార్యకర్తలు గాగల 'ప్రాగాటూల్స్', 'కొత్తగూడెం బొగ్గు గనుల్లాంటి పరిశ్రమలకు చెందిన ట్రేడ్ యూనియన్ల దేశభక్తియుత కృషిలో అగ్రస్థానాలు వహించాయి జిల్లాలలో రక్షణ నిధి సేకరణ ఉద్యమంతో మా పార్టీ సభ్యులు పూర్తిగా సహకరిస్తున్నారు.

పార్టీ నాయకుల డిటెన్షన్ నెహ్రూ వ్యతిరేకులకే లాభకరం

రక్షణ కమిటీలనుండి మా పార్టీని మినహాయించడం, ప్రదేశ్ పార్టీ నాయకత్వం లోని సగానికి పైగా అరెస్టు చేయడం, ఈ మా పార్టీ కృషికంతటికీ ఆటంకం కల్గిస్తూంది ప్రధాని నెహ్రూ విధానాలను దెబ్బతీసి ఆయనను పడగొట్టడానికి అభివృద్ధినిరోధకశక్తులు, రకరకాల పేర్లతో ప్రచారం సాగిస్తూన్న సమయంలో ప్రధాని నెహ్రూ విధానాలను బలపరచడానికి కమ్యూనిస్టు పార్టీ ముందుకు వచ్చింది

ఇటువంటి సమయంలో కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేసి డిటెన్యూలుగా ఉంచడం, అభివృద్ధి నిరోధకవర్గాల ప్రయోజనాలకే తోడ్పడుతుంది

కమ్యూనిస్టు నాయకులను నిర్బంధించి ఉంచడం మా పార్టీ వెనుకనున్న ప్రజానీకాన్ని నిరుత్సాహపరుస్తుందనీ, దేశరక్షణ కృషికి వారిని సమీకరించడంలో ప్రతిబంధకంగా ఉంటుందనీ, మీదృష్టికి తెస్తున్నాము.

అందువల్ల ప్రభుత్వం ఈ వాస్తవ విషయాల నన్నిటినీ గుర్తించి, కమ్యూనిస్టు డిటెన్యూల నందరినీ విడుదలచేస్తూ ఉత్తర్వులు జారీచేయవలసిన సమయం వచ్చింది

పౌరరక్షణ కమిటీల్లో పార్టీకి స్థానమివ్వాలి

పౌరరక్షణ కమిటీలనుండి మా పార్టీ సభ్యులను మినహాయించాలనే నిర్ణయం గురించి కూడా ప్రభుత్వం పునరాలోచించాలి

ఇటువంటి కమిటీలనుండి ఒక పెద్ద పార్టీని మినహాయించడం రాజకీయంగా ఎంతఅవివేకమో మొదటనుండి చెప్పుతునే వున్నాము. కొన్నికొన్ని ప్రాంతాల శాసన సభ్యులనూ సమితి అధ్యక్షులనూ పెద్ద పెద్ద గ్రామపంచాయతీల అధ్యక్షులనూ మినహాయించి పౌరరక్షణకమిటీలను ఏర్పాటు చేయటమూ ఆచరణ రీత్యా ఎంతచిక్కులతో కూడినదో ఇప్పటికే అనుభవపూర్వకంగా రుజువైంది ఇటువంటి కమిటీలు పనిచేసే కమిటీలుగా ఈ దశలో ఉండడంలేదు అని మా అభిప్రాయం

అధికాహారోత్పత్తి ఆవశ్యకత

మన రక్షణకృషిలో ఆహార పదార్థాల ఉత్పత్తి చాల ప్రధానపాత్ర వహిస్తుంది ఆంధ్రప్రదేశ్‌లో ఆహార పదార్థాలమిగులు ఉత్పత్తి ఎక్కువైతే దేశం మొత్తంమీద ఆహారపదార్థాల కొరత అంత తగ్గుతుంది ఆ విధంగా ఆహార పదార్థాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిన అవసరం తగ్గుతుంది అందువల, ఆయుధాల కొనుగోలుకి విదేశీమారక ద్రవ్యం ఇంకా ఎక్కువగా మిగుల్చుకోగలుగుతాము

అందుచేత, ఈ రంగంలో మన రాష్ట్రం చేయగల సేవ చాలఉంది.

నాగార్జున సాగర్ లాంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితంచేయవలసిన అవసరం చాల ఉన్నా, దాని ఫలితాలు వెంటనే లభ్యం కావు అందువల్లత్వరగా ఫలితాన్ని అందివ్వగల మార్గాలను అన్వేషించవలసి ఉంది ఇందుకు ఈ దిగువ సూచనలు చేస్తున్నాము

(అ) పూర్తి అయిన ప్రాజెక్టుల క్రిందకూడా విశాలమైన ప్రాంతాలు ఇప్పటికీ కాలువ నీటితో సాగుబడికి దిగి రాలేదు వచ్చే వ్యవసాయ తరుణం నాటికి ఈభూమి అంతా కాలువనీటితో సాగుబడికి దిగేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలి అతి స్వల్ప వ్యయంతో, అత్యంత విశాలమైన ప్రాంతాన్ని అతిత్వరగా సాగుబడికి దిగేటట్టు చేయడానికి ఇది మార్గమనేందుకు మాకు సందేహం లేదు

(ఆ) వ్యాపార ఎద్దంగానే చిన్నతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎక్కువ ఫలితాలను చేకూరుస్తాయి వాటిని రాష్ట్రమంతటా తలపెట్టాలి

(ఇ) బంజరు భూములు నన్నిటినీ సాగుబడికి తేవాలి ఇటువంటి సమయంలో భూమిని వృథాగా వుంచడం దానిని పూర్తిగా దుర్వినియోగం చేయడం అన్నమాటే. వాటిని సాగుచేసేందుకు ప్రజలను, ముఖ్యంగా భూమిలేనివారిని ప్రోత్సాహపరచాలి బంజరుభూములను సాగుచేసేందుకు పెనాల్టీలను ఈ అత్యవసర పరిస్థితి కొనసాగినంతకాలం రద్దుచేయాలి

(ఈ) మనరాష్ట్రంలో రైతు రసాయనిక ఎరువులను ఉపయోగించడం నేర్చుకున్నాడు రసాయనిక ఎరువులకు చాల గిరాకీఉంది మన రాష్ట్రం కోరినంతకు తగినంత ఎరువు కేటాయింపులేదు ఆ కేటాయించినది కూడా ఆలస్యంగా చేరుతూంది మన రాష్ట్రానికి ఎరువుల కేటాయింపును పెంచేటందుకు కూడా సకాలంలో ఆ ఎరువు వ్యవసాయతరుణం ప్రారంభం కావడానికి ఒక నెల ముందుగా అది పూర్తిగా సప్లయి అయేలా చూసేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలి

భారత - చైనా సరిహద్దు ఘర్షణ శోచనీయమని ఫిన్లాండు కమ్యూనిస్టుపార్టీ

హెల్సింకీ, జనవరి 7

భారత చైనాల సరిహద్దు ఘర్షణ అది మంచీ శోచనీయమైన ఘటననీ, పరస్పర ఇచ్చి పుచ్చుకునే పద్ధతిపైన, శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకొని వుండవలసిందనీ, ఫిన్లాండు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నేడు ప్రకటించింది

కేంద్ర కమిటీ సమావేశం రెండు రోజులు జరిగింది నేడు ప్రకటితమైన తీర్మానంలో, కమ్యూనిస్టుపార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాల ప్రస్తావనవుంది ఆ విభేదాలు తాత్కాలికమని కూడా ఆ ప్రకటన పేర్కొంది

"క్యూబాను సంరక్షించడంలోనూ, శాంతియుత సహజీవన విధానం విషయంలోనూ సోవియట్ యూనియన్ తీసుకున్న దృఢమైన శాంతి వైఖరి సరియైనది అని ఆ తీర్మానం పేర్కొంది.

ఉపాధ్యాయులరిట్రెంచిమెంటు ఉత్తర్వును ఉపసంహరించాలి

ప్రభుత్వానికి మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్సమావేశం విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జనవరి 7

ఈ సంవత్సరం నిర్బంధ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టబడిన సందర్భంగా నియమితులైన ఉపాధ్యాయులను రిట్రెంచిచేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వును ఉపసంహరించుకొని ఆ ఉపాధ్యాయులను సర్వీసులో ఉంచుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది

ఈ పరిషత్ సమావేశం రెండు రోజులు జరిగి గత శుక్రవారం నాడు ముగిసింది.

ఈ తీర్మానాన్ని శ్రీ వి. పి. రామాచారి యం. యల్. సి. ప్రతిపాదించారు ఆ తీర్మానంలో ఈ విధంగా వుంది: పాఠశాలల్లో ఇప్పటికే వదలాది విద్యార్థులు చేరారు ఈ రిట్రెంచిమెంటువలన ఆ నెలనుండి విద్యావంతులైన యువకులు (వారిలో చాలమంది ప్రభుత్వ సాయంతో శిక్షణపొందారు) నిరుద్యోగులవడమే గాక, పాఠశాలల్లో విద్యాబోధన దెబ్బతింటుంది ప్రాథమిక విద్య జాతీయ పథకం కావడ వలన, అత్యవసర పరిస్థితిలోకూడా, ఈ పథకాన్ని వాయిదా వేయరాదు దానివలన, భావి తరంవారి విద్య, ముఖ్యంగా తెలంగాణా వంటి వెనుకబడిన ప్రాంతంలో విద్య దెబ్బతింటుంది

అధికాహారోత్పత్తికి భారీ ఎత్తున విద్యుచ్ఛక్తి సరఫరాకు గాను ప్రత్యేక పథకాన్ని మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేయబడింది

తమపట్ల [illegible] శత్రు వైఖరిని పెంచుకుంటున్నదని సౌదీఅరేబియా ప్రభుత్వం ఆందోళన పడుతున్నది

భారతదేశ వైఖరిపట్ల ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల అనుకూలాభిప్రాయం

తమపర్యటనానుభవాలపై శ్రీ డాంగే వివరణ

బొంబాయి, జనవరి 6

చైనా సైన్యాలు సెప్టెంబరు 8 వ తేదీ స్థానాలకు మరలిపోవాలని భారతదేశం కోరుతున్న కోర్కె ప్రస్తుత పరిస్థితుల్లో సమంజసమైనదేనని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ బ్రిటిష్ ఇటాలియన్ పార్టీలుకూడా ఆమోదించాయని ఇటీవల ఆ దేశాలలో పర్యటించి వచ్చిన భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ఇక్కడ తెలియజేశారు

మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశంలో శ్రీ డాంగే తన పర్యటన ఫలితాలను గురించి తెలియజేస్తూ పైవిధంగా అన్నారు.

భారత చైనా దేశాలు, ఒకరి నొకరు దురాక్రమణ పరులుగా చిత్రించుకొన్నారని చెప్పరంటేనే ఒకే గాటకట్టి తాను మాట్లాడినట్లు ఒక విదేశ వార్తా సంస్థ తప్పుడు ప్రచారం చేసిందనీ చైనా దురాక్రమణ చేసినదని తాను స్పష్టంగా చెప్పాననీ అన్నారు

కొలంబో

(1 వ పేజీ తరువాయి)

నెహ్రూతో చర్చలు సాగించేంతవరకూ ప్రతిపాదనలఎట్ల చైనా వైఖరికూడా ప్రచురించబడదు

శాంతియుత సహజీవనసూత్రంపట్ల సింహళ్, చైనా దేశాలు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించాయి సామ్రాజ్యవాద, వలసవాద, నయా వలస విధానశక్తుల విస్తరణ, దురాక్రమణ లక్ష్యాలకు వ్యతిరేకంగా, ఆసియా ఆఫ్రికా దేశాలు మరింత సౌహార్దంతో ఉండాలని కోరుతూ ఆ సంయుక్తప్రకటన ముగిసింది.

కృష్ణాజిల్లా పరిషత్ చిలకలపూడి

టెండరు నోటీసు నెం 12/62 63

కృష్ణాజిల్లా పరిషత్ యగ్జిక్యూటివు ఇంజనీరుగారిచే యీ దిగువ సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు ది 11 1 63 మధ్యాహ్నము 3 గంటలకు తీసుకోబడి, అదే రోజున 3 30 గంటలకు తెరువబడును టెండరు షెడ్యూల్సు ప్రతి పనికి ఎదురుగా చూపబడిన సొకము చెల్లించి 9 1 63 తేదీనుండి 10 1 63 తేదీవరకు ఆఫీసు పనిచేయువేళలందు పొందవచ్చును టెండరు ధరావతు కృష్ణాజిల్లా పరిషత్తు జనరలు ఫండ్సుకు కృష్ణాజిల్లాలోని స్టేటుబ్యాంకులలో గాని, గవర్నమెంటు ట్రెజరీలలో గాని కట్టి ఆ చలాను టెండరుకు జతపరచ యును టెండరును అంగీకరించుటకుగాని నిరాకరించుటకుగాని జిల్లాపరి యగ్జిక్యూటివు యింజనీరుగార్కి పూర్తి అధికారము కలిగియున్నది.

రేట్లు అన్నియు రూపాయలు నయాపైసలలో అంకెలు మరియు రములలో వ్రాయవలయును. ఇన్‌కంటాక్సు క్లియరన్సు సర్టిఫికెట్లు తప పరచవలయును

[illegible]	పని పేరు	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7
1.	మేడూరునుండి పయిడిగొండలపాలెం వరకు రోడ్డు మెటలువేయుట	రు. 20 000	రు. 500	ఎల్ ఎస్	31-3 63	రు. 5
2	కపిలేశ్వరపురము గ్రామంలో జిల్లాపరిషత్తు స్కూళ్ళకు బిల్డింగు రిపేరుచేయుట	7,500	200	,,	3 నెలలు	5-10
3.	4,000 టనుల మందు సామానులు స్టోరుచేయుటకు బందరులో బిల్డింగు కట్టుట	6,000	150	,,	3 నెలలు	5 10
4	జుజ్జువరం జొన్నపాడు రోడ్డునకు స్పెషలు రిపేర్లు	8,800	100	,,	3 నెలలు	5-10
5	ఫ్రెంచిపేటనుండి బాబానగరు మీదుగా కాన్‌బెల్ పేటకు 0/0 0/4+330 మధ్య బందరు మునిసిపల్ లిమిట్సులోను మరియు గూడూరు సమితి లిమిట్సులో 0/4 + 330 నుండి 1/7 వరకు రోడ్డు వేసి మెటలువేయుట	95,000	2,400	,,	6 నెలలు	10 20
6	ఏలూరు కాలువమీద దావాజీగూడెం వద్ద 15/6 మైలువద్ద వంతెన కట్టుట	1,83,000	3,325	,,	12 నెలలు	15 30
7	బొడ్డపాడునుండి వలూరిపాలెం వరకు మెటలురోడ్డు వేయుట	56,000	1,400	,,	31 3 63	10-20
8	వణుకూరునుండి కేసరపల్లి వరకు మెటలు రోడ్డు వేయుట	40,000	1,000	,,	31 3 63	10 20
9	చిలకలపూడిలోని పాత జిల్లా పరిషత్తు ఆఫీసు స్పెషలురిపేరు చేయుట	8,000	200	,,	3 నెలలు	5-10
10	కూచిపూడి జక్కినూ నుండి అద్యంకి జక్కను వరకురోడ్డును స్పెషలు రిపేరు చేయుట	15,000	375	,,	31 3 63	5 10
11	వినంపూడి కాల్వనుండి పెడసనగల్లు గ్రామము వరకు రోడ్డు స్పెషలు రిపేరు చేయుట	15,000	375	,,	31 3 63	5-10
1	ఏలూరు కాలువ 14/6 మైలులో బుద్ధవరం గ్రామమువద్ద బ్రిడ్జి అప్రోచు ఫారం చేయుట	50,000	1,300	,,	31 3 63	10 30

(సం) కె శ్రీరామమూర్తి

ఎగ్జిక్యూటివు యింజనీరు, 29-12-62.

రేడియో

గురువారం జనవరి 10
శక 1884, పుష్య 20

విజయవాడ

357 1 మీ (840 కిలో సై)

ఉదయం 6 30 శుభోదయం 6 35 ప్రసార తరంగిణి 6 45 భక్తిరంజని మాతృవందన గీతములు, సూక్తి ముక్తావళి 7 00 తె వా 7 15 భక్తి విశేషం 7 20 సంగీత శిక్షణ 7 30 పాఠశాలల సావిత్రి 8 0 ఆం వా 8 15 హిం వా 8 30 క్లాసిక్ 9 00 ఆగ్లము, 9 05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12 30 కార్మికుల కార్యక్రమం (హిం) 1 00 క్లాసికల్ 1-30 మణిమాల 1 50 తె వా 2 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం: 6 0 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం వా 6 20 గ్రామస్థులకు 7 0 తె వా 7 15 గ్రామస్థులకు 7 30 ప్రసంగం (హిం) 7 45 శాం, శా, కల్లవి (మ రి) 8 30 అంగ్లము (ఢి రి) 8 40 లలిత సంగీతం 8 55 ఆంగ్లము 9 00 ఆం వా 9 30 ఫిల్మ్ సంగీతం 9 45 అఖిల భారత రూపక కార్యక్రమం 10 0 ప్రకటించబడును; 10 15 నవరసాల 10 35 వాతావరణ సూచన, సమాప్తి

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలో సై)

ఉదయం: 6 30 సుప్రభాత (వి రి) 6 8 కార్యక్రమ వివరణ 6 45 భక్తి రంజని (వి రి) 6 55 సూక్తిముక్తావళి 7 00 తె వా 7 15 [illegible] 7 20 సంగీత శిక్షణ 7 30 సంగీత రిమయ కార్యక్రమం 7 45 చేతనా గీత్ 8 0 ఆం వా 8 15 హిం వా 8 30 [illegible] 9 00 ఆగ్లము 9 05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12 30 కార్మికుల కార్యక్రమం 1 00 స్త్రీల (ఉరూ) 1 30 లలిత్ గీత్ 1 45 విరామ సంగీత 1 50 తె వా 2 00 హై బి వలె 2 10 ఉ వా 2 20 హై బి వలె 2 30 ప్రసార సమాప్తి

సాయంత్రం 6 0 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం వా 6 20 ఉరూ కదంబ కార్యక్రమ 7 00 తె వా 7 15 శ్రోతలకు 7 30 ఉ వా 7 45 రాగ తానం పల్లవి (మ రి) 8 30 అంగ్లము (ఢి రి) 8 40 విరామ సంగీత 8 45 ఖయాల్ 8 55 ఆంగ్లము 9 00 ఆం వా 9 15 ఢిల్లీ నుండి 9 30 అఖిలభారత రూపక కార్యక్రమ ప్రాంతీయ (మ రి) 10 00 ఖయాల్ 10 35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైద్రాబాద్ బి

89 42 మీ (3355 కిలో సై)

ఉదయం 6 30 హై ఎ వలె 7 45 ప్రసార సమాప్తి

49 03 మీ (6120 కిలో సై)

9 00 హై ఎ వలె 9 05 ప్రసార సమాప్తి

42 02 మీ (7140 కిలో సై)

మధ్యాహ్నం 12 30 హై ఎ వలె 1 00 శాస్త్రీయ సంగీత 1 30 హై ఎ వలె 2 00 వాతావరణ సూచన శాస్త్రీయ సంగీతం 2-30 ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలో సై)

సాయంత్రం 6 0 హై ఎ వలె 6 20 గ్రామస్థులకు 7 0 తె వా 7 1 గ్రామస్థులకు 7 30 మన కర్తవ్యం అత్యవసర పరిస్థితి వస్తూత్పత్తి (ప్రసం) 7 45 హైదరాబాద్ ఎ వలె 9 30 ఖయాల్ 9 45 హై ఎ వలె 10 5 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ - బి

311 8 మీ (1430 కిలో సై)

60 98 మీ (4920 కిలో సై)

ఉదయం 6 45 మంగళగానం 7 0 తె వా 7 15 సంగీతమంజరి 7 30 కుడికురివ్వ 8 0 ఆ వా 8 15 ప్రాంతీయ వార్తలు 8 20 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12 00 కార్మికులకు 12 30 మా పాఠశాలకు 1 00 కదంబం 1 30 ఆం వా 1 40 గీతమంజరి 1 50 తె వా 2 00 మనోగీతం 2 10 ఉన్నత పాఠశాలలకు 2 40 ప్రసార సమాప్తి

సాయంత్రం 5 30 పాశ్చాత్య సంగీత 6 0 ఆం వా 6 05 ప్రాంతీయ వార్తలు 6 20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు, వాణిజ్య ధరలు (ఆంగ్లం) 6 30 కార్యక్రమ వివరాలు (తమిళ్), 6 35 మనకార్చెల్ ఎస్ నటరాజ అయ్యర్ 7 0 తె వా 7 15 లలితాగానం 7 45 రాగం, తానం, పల్లవి 8 30 శ్రోతలు కోరిన పాటలు 8 55 ఆంగ్లము 9 00 ఆం వా 9 15 రూపక (ఆంగ్ల) 9 30 అఖిల భారత రూపక కార్యక్రమం (తెలుగు) 10 00 సంగీతామృతం 10 35 ప్రసార సమాప్తి

సింహాచలంలో తుఫాను, ఉత్తర ప్రాంతాల్లో గాలివానలమూలంగా రైలు, రోడ్డు రవాణాలకు అంతరాయం ఏర్పడలేదు. వరిపంటకు నష్టం ఏర్పడింది.

మేకప్ ఆర్టిస్టు శ్రీ రామచంద్రరావు సహాయనిధి

విరాళాలకు సహాయనిధి కమిటీ విజ్ఞప్తి

విజయవాడ జనవరి 8

మేకప్ ఆర్టిస్టు శ్రీ ఎ రామచంద్రరావుగారి కుటుంబానికి కొంత నిధిని సేకరించి సహాయం చేయాలని ఏర్పడిన సహాయనిధి కమిటీ వారు క్రింది ప్రకటన చేసున్నారు

ఆంధ్ర నాటకరంగమునకు చాలకాలముగా అమూల్యమైన సేవ చేసి ఇటీవలనే అకాల మరణము నొందిన సుప్రసిద్ధ మేకప్ ఆర్టిస్టు శ్రీ ఎ రామచంద్రరావుగారి కుటుంబమువారికి ఎటువంటి ఆస్తియూ ఆధారములూ లేవు. ఆదరించగలిగిన బంధువులూ లేరు. బిడ్డలు సంపాదించి కుటుంబ పోషణ చేయగల వయస్సుగలవారు కారు. వారి ధర్మపత్ని, చిన్నవయసుగల కొమ్మిదిమంది బిడ్డలు నిరాధారులై యున్నారు. ఈ లోటు ఒకరివలన తీరునది కాదు. ఈ విపత్సమయములో వారిని ఆదుకొనవలసిన బాధ్యత కేవలం కళాకారులదే కాదు, కనుక ప్రతి కళాకారుడు ఉదారంతో తమకు తోచినది విరాళములిచ్చి ఆదుకొనవలెనని ప్రార్థన తోడ్పడి, శ్రీ రామచంద్రరావుగారి ఆత్మకు శాంతి నొసగ కోరుచున్నాము. విరాళములు ఈ దిగువ అడ్రసుకు పంపగోరుచున్నాము డా॥ పి వి ఆకాశ్ ఎం బి బి ఎస్ గౌరవ కార్యదర్శి రామచంద్రరావు కుటుంబ సహాయనిధి కమిటీ కోశాధికారి, రామారావు వీధి, గాంధీనగరం, విజయవాడ 3 ”

ఆసిఫాబాద్ తహశీల్దారు

ఉన్నతశిక్షణకు అమెరికా పంపాలని ప్రభుత్వ నిర్ణయం

ఆసిఫాబాదు జనవరి 4

ఆసిఫాబాదు తాలూకా తహశీల్దారు శ్రీ వి. వెంకటేశ్వరరావును అమెరికా పంపడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వీరు అమెరికాలో 3 ఏళ్ల పాటు వుండి సివిల్ ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నత శిక్షణను పొందుతారు

బంగారు వెండి ధరలు

విజయవాడ జనవరి 8
మధ్యాహ్నం 1 గంట)

మేలిమి పాట్లా 10 గ్రా	రు 107 00
మూ 10 గ్రాములు	రు 107 00
సవరను 8 గ్రాములు	రు. 87 10
వెండి 1 కిలోగ్రాం	రు. 20 52
వెండి 10 గ్రాములు	రు. 40 00

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 7

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసు వారు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు

ధాన్యం

వడ్లు	విజయవాడ	43 62 38 00
”	కాకినాడ	40 78 3 89
అక్కుళ్ళు	విజయవాడ పాత	81 25
	కొత్త	81 50
”	తాడేపల్లిగూడెం	84 87
	కొత్తవి	80 26
”	కాకినాడ పా॥	86 51
	కొత్తవి	81 7
”	ఆముదాలవలస కొత్తవి	80 33
సన్నకాటుకలు		
తాడేపల్లిగూడెం	పా॥	86 84 81 58
సన్నాలు	ఆముదాలవలస	82 00
మెంటకొలుకులు:	నెల్లూరు పా॥	44 12

మిలు బియ్యం

నంబర్లు	విజయవాడ	రు 78 50
ఆముదాలవలస		62 56
అక్కుళ్ళు	విజయవాడ పాతవి	59 42
	కొత్తవి	45 50
”	తాడేపల్లిగూడెం	56 76
	కొత్తవి	51 8
”	కాకినాడ పాతవి	54 93
	కొత్తవి	48 48
”	ఆముదాలవలస కొత్తవి	49 71
సన్నకాటుకలు		
”	తా॥ గూ॥ పా॥	62 16 54 05
సంబ	కాకినాడ	68 32 53 59
”	చిత్తూరు	
మెంటకొలుకులు	నెల్లూ	71 00

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు 60 00
”	నంద్యాల	57 50
”	ఆదోని	51 7
”	విజయనగరం	51 19
పప్పు	విజయవాడ	84 00
”	నంద్యాల	77 50
”	ఆదోని	77 50
”	విజయనగరం	76 00
నూనె	విజయవాడ	164 00
”	నంద్యాల	154 50
”	ఆదోని	1 8 90
”	విజయనగరం	1 7 78

అపరాలు

కందులు	విజయవాడ కొత్తవి రు.	42 00
”	గుంటూరు	44 00
”	ఆముదాలవలస	49 62
మినుములు:	విజయవాడ	69 00
”	గుంటూరు	70 00
”	ఆముదాలవలస	57 52
పెసలు	విజయవాడ	46 00
”	గుంటూరు ఎర్రవి	4 00
”	ఆముదాలవలస	50 80
శనగలు:	విజయవాడ	10 00

జొన్నలు

నంద్యాల	46 00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు. 48 00
మూడవరకం అనకాపల్లి	41 70
మొదటిరకం, చిత్తూరు	69 33
మూడవరకం ”	55 33

జీడిపప్పు

మోరి:

	అమెరికన్ రకం	రు 484 25
”	దేశవాళి	430 20
”	బద్దలు	380 25
”	ముక్కలు	300 30

మిర్చి

దేశవాళి	గుంటూరులో	రు. 480 00
జి 2 రకం	గుంటూరు	360 00

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	490 00	500 00

కొబ్బరికాయలు

వెయ్యి టికి ధరలు

	కొత్తవి	పాతవి
విజయవాడ:	రు 187 00	220 00
పాలకొల్లు	160 00	310 00
రాజమండ్రి		

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు
	[illegible]	రు
కడపలో:	కొమ్ములు	
	దుంపలు	

జనపనార

విజయనగరం	మొదటిరకం	58 35
	రెండవరకం	52 27
	మూడవరకం	46 92
ఆముదాలవలసలో	మొదటిరకం	56 66
	రెండవరకం	40 83
	మూడవరకం	42-66

మూడవ ప్రణాళికా కాలంలో 43 పారిశ్రామిక వాటికలు స్థాపన

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాద్, జనవరి 7

ఒక సహకార పారిశ్రామిక వాటికను తెలంగాణా నిధులలో మిగిలిన డబ్బుతో నిర్మించాలని నిశ్చయించామని పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ లక్ష్మీనరసయ్య నేడు పత్రికలవారికి తెలియజేశారు

(సనత్‌నగర్, విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్, సామర్లకోట కడపలలో పారిశ్రామిక వాటికలు పని చేస్తున్నాయని మంత్రి తెలియజేశారు

హైదరాబాద్‌లోని చందులాల్ బరదారి పారిశ్రామిక వాటిక అతి కొద్దికాలంలో పని ప్రారంభిస్తుంది అని ఆయన తెలియజేశారు

ఆయన ఇంకా ఈ వివరాలను వెల్లడించారు

ఇప్పటికి 220 బిల్డింగులు కట్టడం పూర్తయింది ఇందులో 10 మినహా మిగతావి ఉత్పత్తికి ఉపయోగపడుతున్నాయి ఇప్పటి ఈ వాటికల నిర్మాణ నిమిత్తం 0 లక్షల రూపాయలు ఖర్చాయింది 203 లక్షల రూపాయల ఉత్పత్తి జరిగింది 2,200 మందికి పని లభించింది

ఈ పారిశ్రామిక వాటికలలో సైకిళ్ళు వాటివిడిభాగాలు శాస్త్రీయ పరికరాలు, రేడియో పార్టులు, [illegible], డైస్, మోల్డులు, బాటరీలు వగైరా తయారవుతున్నాయి

మూడవ ప్రణాళికా కాలంలో 43 పారిశ్రామిక వాటికలు నిర్మించటం జరుగుతుంది వాటి నిర్మాణానికి 810 లక్షల రూపాయలు ఖర్చవుతుంది అందుకు కావలసిన 810 లక్షల రూపాయలలో 220 లక్షల రూపాయలు సాధారణ ప్రణాళికా కేటాయింపు చివరదాని నుండి, 90 లక్షలు తెలంగాణా మిగులు నుండి కేటాయించబడుతుంది.

వాటిలో 14 ప్రభుత్వ సహాయంతోను, కోఆపరేటివ్ బేసిస్‌మీద ఒకటి, తెలంగాణా ఏరియాలో 10, రూరల్ వాటికలు 18 మొత్తం 43 వాటికల నిర్మాణం మూడవ ప్రణాళికాంతానికి పూర్తవుతుంది. ముందుగా ప్రభుత్వ సహాయంతో నిర్మాణమయ్యే వాటికల పని ప్రారంభం అవుతుంది

తెలంగాణా ప్రాంతంలో నిర్మాణం అయ్యే 10 వాటికలకు 7 50 లక్ష రూపాయలు తెలంగాణా మిగులు నిధుల నుండి ఈ సంవత్సరం ఖర్చుపెట్టడం జరుగుతుంది

కాగితం ఒక ప్లాంటు తెలంగాణాలో తగిన తలం కూడా సమకూరింది దీని నిర్మాణానికి కావలసిన విద్యుచ్ఛక్తి విద్యుచ్ఛక్తికోసము సరఫరా అవుతుంది కన్నెగసాని ప్లాంటు థర్మల్ విద్యుచ్ఛక్తి స్టేషనులనిమిత్త పని ముమ్మరంగా సాగుతూంది కొత్తగూడెం పరిశ్రమకు కావలసిన నీరు, విద్యుచ్ఛక్తి నీటి నుండి లభ్యమవుతుంది

కోమడల్ స్కూటర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఒక ప్రైవేట్ కంపెనీ రిజిష్టరు అయింది ఈ పరిశ్రమ నిర్మాణముకు గాను 400 ఎకరాలను కొలంకి ఇవ్వవలసిందిగా విశాఖపట్నం రేవు అధికారులతో సంభాషిస్తున్నాము నీరు విద్యుచ్ఛక్తిని గురించి స్థానిక అధికారులకు పరిశ్రమ యజమానులకు మధ్య సంభాషణలు సాగుతున్నవి 1965 66 లో ఈ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభమవుతుంది

ఆంధ్ర దేశ్‌కు 12 000 కదురులతో గల 18 నూలుమిల్లులకు అనుమతి యివ్వబడింది

ఆ మిల్లుల మినహా మిగతా వాటికి లైసెన్సు లభించింది. యంత్రాలకు ఆర్డరు ఇచ్చారు

ఆ మిల్లులు యివి వెంకటలక్ష్మి మిల్ నంద్యాల, విజయలక్ష్మి నూలు మిల్లు శ్రీకాకుళం జిల్లా, వెంకటరత్నమాంబ మిల్లు నిజామాబాద్, వెంకటసుబ్బారెడ్డి మిల్లు చిత్తూరు జిల్లా, నటరాజ నూలు మిల్లు ఆదిలాబాద్, పెనగల్ బట్ట మిల్లు హైదరాబాద్

రాష్ట్రంలో పెద్ద పరిశ్రమల అభివృద్ధి

పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాద్, జనవరి 7

100 టన్నుల ముడిసరుకుతో పరిశ్రమను నిర్మించుటకు శ్రీ హనుమంతరావు పెట్టుకొన్న దరఖాస్తును భారత ప్రభుత్వం ఆమోదించిందని బోధన్ కాగితపు పరిశ్రమనుగురించి మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య చెప్పారు. నిజాం పంచదార పరిశ్రమ అధికారులు దీనికి ముడిసరుకును అందజేయుటకు ఒప్పుకొన్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుదారుడు ఈ విషయమై ఆ పరిశ్రమకు ముడిసరుకు ఏలాగు సమకూర్చాలి దేశంలో మూడు యూనిట్లను స్థాపించుటకు విదేశీ సహాయదారులు అనుమతి పొందారని అందులో బోధన్ ఒకటని కొంతకాలం క్రిందట దరఖాస్తుదారు డన్నారు

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ రిజిష్టరు అయినది. ఈ పరిశ్రమకు కావలసిన పెట్టుబడినికూడా అనుమతించింది అమెరికా సంస్థతో కలిసి చేసిన సహకార ఒప్పందాన్ని భారత ప్రభుత్వ అధి

1965 నాటికి మద్రాసు వాల్తేరుల మధ్య డబుల్ లైన్

చీఫ్ ఇంజనీరు వెల్లడి

సేలం, జనవరి 7

మద్రాసు వాల్తేరు మధ్యగల రవ్వందల మైళ్ళ పొడవు రైలు మార్గం 1965 నాటికి డబుల్ లైన్ (జంట రైలు మార్గం) కాగలదని దక్షిణ రైల్వేల నిర్మాణ చీఫ్ ఇంజనీరు జె ఎ వారియర్ ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

వాల్తేరువద్ద అప్పుడే పని ప్రారంభమైనదని ఆయన చెప్పారు.

మద్రాసు ఈరోడ్ల మధ్యగల 285 మైళ్ళ రైలుమార్గాన్ని (తిరుప్పూరు మోగపూర్ల మధ్య 38 మైళ్ళు తప్ప) 1965 నాటికి డబుల్ లైన్ వేయడం పూర్తికాగలదని ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

మద్రాసు ఆరక్కోణం లైనులో 41 మైళ్ళు యిప్పటికే డబుల్ లైను అయింది. 20 మైళ్ళ మినహా ఆరక్కోణం తిరుప్పూర్‌ల మధ్యనున్న 95 మైళ్ళ మార్గమూ ఇప్పుడు డబుల్ లైన్ అయింది మోగపూర్, ఈరోడ్ల మధ్యగల 71 మైళ్ళ మార్గంలో ఇప్పుడు పని జరుగుతోంది.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు అమృతసర్ ప్రజలు రు 1,20,938 రక్షణనిధిని నిన్న అందజేసారు.

కార్మికవర్గ సేవలో పోటీపడదాం

హెచ్ యమ్ యస్. కార్యదర్శి విజ్ఞాపన

హైదరాబాద్, జనవరి 8

ఎ ఐ టి యు సి కార్యకర్తలను కొట్టటంలో గాక కార్మికవర్గ సేవతో పోటీకి రావలసిందిగా కాంగ్రెసు ఆధ్వర్యాన వుండే ఐ యన్ టి యు సి నాయకులను కోరుతూ హెచ్ యమ్ యస్ కార్యదర్శి ఎ ఆర్ దేవరాజ్‌గారు ఒక ప్రకటన చేశారు ఆ ప్రకటనలో ఇలా వుంది.

ఎ ఐ టి యు సి అనుబంధ సంస్థలకు చెందిన కార్యకర్తలను కొట్టడం జాతీయ ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలకు ఒక నిత్య కార్యక్రమమైనట్లు కనబడుతున్నది. మల్లయ్య, రణయ్య అనే ఇద్దరి ఎ ఐ టి యు సి కార్యకర్తలు సర్కిల్ నెం. 1 దగ్గర యూనియన్ ఫండ్ వసూలు చేస్తూ వుండగా ఐ యన్ టి యు సి కార్యకర్తలు వచ్చి కొట్టారు. గత నెల ఆఫీసుమీద దాడిచేశారు

శ్రీ షరీఫుద్దీన్, అంజయ్య, శ్రీరాములు, బాలయ్య అనేవారు ఎ ఐ టి యు సి వర్కర్లను కొట్టారు. గతనెల వారు ఆఫీసుమీద దాడిచేశారు.

ఇప్పుడు ఐ యన్ టి యు సి నాయకులు కోఆపరేటివ్ సొసైటీలకు ఆహారధాన్యాల సప్లయి మాని ఈ పనికి పూనుకున్నట్లు కనబడుతున్నది. ఇది వారికి అపకీర్తి కలుగజేస్తుంది

వారి నాయకులకు ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాము. మీ ముఖ్య కార్యకర్తలను మాతో కార్మికులకు సేవచేయటంలో పోటీకి రమ్మనండి కార్మికవర్గ హక్కుల రక్షణకు ముందుకు రండి కాని కార్మిక వర్గవ్యతిరేక పనులలో కాదు' (వి. వి.)

ఇన్‌ఫర్మేషన్ డైరెక్టర్ కృషికి ముఖ్యమంత్రి మెప్పుకోలు

హైదరాబాద్, జనవరి 7

మనదేశం ఉత్తర సరిహద్దును చైనా దురాక్రమణనుండి కాపాడాలంటూ ప్రజలను ఉత్తేజపరచేటందుకు మన రాష్ట్ర ఇన్‌ఫర్మేషన్ శాఖవారు తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని చూచి ముఖ్యమంత్రి ఇన్‌ఫర్మేషన్ డైరెక్టర్‌ను, ఆయన సిబ్బందిని అభినందించారు.

“ఆ చిత్రం దేశానికి స్ఫూరితమైన ఒక విజ్ఞప్తిని ప్రజలకు అందిస్తున్నది రెండవ రంగంలో అంటే వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి పెంపొందించేటట్లు చేయాలంటూ కార్మికులకు రైతులకు ఒక చక్కటి సందేశాన్ని అందజేస్తున్నది” అన్నారు ముఖ్యమంత్రి

ఖమ్మం సెషన్సు కోర్టుకు వెళ్లకుండా లాయర్ల అసమ్మతి

జడ్జీ చర్యకు నిరసన సూచకంగా

ఖమ్మం, జనవరి 8

గత మూడు సంవత్సరాలుగా “బార్ రూము” గా వుంటున్న గదిని ఖమ్మం సెషన్సు జడ్జి ఖాళీ చేయించి కోర్టు సిబ్బందికి వినియోగించడం పట్ల అసమ్మతిగా ఖమ్మం సెషన్సుకోర్టుకు ఈ నెల రెండవ తేదీనుండి న్యాయవాదులు కేసులలో వాదించటానికి వెళ్ళడంలేదు

జడ్జి చర్యపట్ల బార్ అసోసియేషన్ సభ్యులకు కలిగిన అసంతృప్తి, పరితాపం ఈ నిశ్చయానికి దారితీసినట్లు అసోసియేషన్ వర్గాల ద్వారా తెలిసింది

కోర్టులోని 'బార్ రూము' ఖాళీ చేయించడం గురించి స్థానిక బార్ అసోసియేషన్ సమావేశంలో చర్చ జరిగి ఒక తీర్మానం చేయబడింది. న్యాయవాదులకు ఇందుమూలముగా ఏర్పడుతున్న అసౌకర్యాలను జడ్జీ దృష్టికి తీసుకురావడం జరిగినది కాని, తగిన ఫలితంలభించనందువల్ల ఈస్థితిలో కోర్టుకు వెళ్ళి వాదించడం చాలా బాధాకరంగాను, అసౌకర్యంగాను భావించి కోర్టుకు వెళ్ళడం లేదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశాలాంధ్ర విలేకరి కలుసుకోగా తెలిపారు.

గత శనివారంనాడు ఆరోజు విచారణకు రావలసిన కేసులు వాయిదాపడుతున్నట్లు ఇందువల్ల క్లయింటు చాలా అసౌకర్యాలకు గురి అవుతున్నట్లు స్పష్టంగా కన్పించింది. లాయర్లు తమ తమ కేసులలో దాఖలు చేసిన వకాలాలను ఉపసంహరించుకున్నట్లు కూడా తెలుస్తున్నది. (వి వి)

కేరళ హైకోర్టు జడ్జి శ్రీ గోవింద మీనన్ వల్లూర్ బాడేమ్ గ్రామంలో హెల్త్ సెంటర్‌ని ప్రారంభించారు

ఊటుకూరు సహకార సంఘం

ఊటుకూరు, జనవరి 4

కృష్ణాజిల్లా తిరువూరు సమితి, ఊటుకూరు గ్రామ సహకార పరపతిసంఘపు నూతన పాలక వర్గ ఎన్నికలు ఈ నెల 1 వ తేదీ జరిగినవి. శ్రీ చెరుకూరి జగ్గరామయ్య (అధ్యక్షులు) శ్రీ రామిశెట్టి వేణుగోపాలరావు (ఉపాధ్యక్షులు) శ్రీ చావా వెంకయ్య (కార్యదర్శి) [illegible] మంది సభ్యులు

డాక్టర్‌గా నుండండి



ఇంటివద్ద పోస్టుద్వారా హోమియోపతిని గవర్న్‌మెంటు రిజిష్టరు కాలేజీ డిప్లొమా పొందండి ప్రాస్పెక్టస్ ఉచితము వివరములకు:

INDIAN HOMOEOPATHIC COLLEGE
(VA) JULLUNDUR CITY

ప్రవేశరుసుము లేదు
ప్రతినెలా రు 100/ రు 50/, మరియు 25/
సంపాదించండి
రామతీర్థ (హిందీ) మాసపత్రిక నుండి
పదునక్రమంతో మూడు మంది రచనల యొక్క
ఎంట్రీలను పంపి [illegible]
సంవత్సర చందా రు 5-00
ఒక ప్రతి ఖరీదు రు 0-50 న పై
పోస్టేజీతోసహా రు 0 65 న పై
పుస్తకషాపుల యందు మరియు న్యూస్ పేపర్ విక్రేతల దగ్గర లభించును
రామతీర్థ యోగాశ్రమ్
దాదర్ బొంబాయి 14.

గనిని బట్టి మట్టి...భూమిని బట్టి నాగలి



భారతదేశమందలి వివిధరకాల భూములను తెలిపే దేశపటం

భారతదేశంలో అనేక వివిధ రకాల భూములు వున్నవి సహజ పద్ధతిగా ఆ భూమికి తగిన నాగలి అనుభవజ్ఞులైన రైతులు తమ భూసార స్వభావమును బట్టి తమ నాగలిని ఎన్నుకుంటారు కిర్లోస్కర్ నాగళ్లు 20 వివిధ రకాలలో లభించుచున్నవి గనుక తన భూమికి తగిన కిర్లోస్కర్ నాగలిని ఎన్నుకొనుట రైతుకు సులభం కిర్లోస్కర్ నాగళ్లు నమ్మకమైనవి గనుక అనేక సంవత్సరములు నిరాటంకంగా పనిచేయుచున్నవి

వివరాల కోసం వ్రాయండి
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి జిల్లా సాంగ్లి మహారాష్ట్ర స్టేట్

S ss KTI 8/63

బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ 338/2&3 రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్

జ్యోతి
జ్యోతి డీలర్లు నియామకం
ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో
'జ్యోతి' పంపులకు డీలర్లను
నియమించుటకు ఉత్సుకతతో నున్నాము
డీలర్లుగా వుండుటకు ఉత్సాహము గలవారు
మాస్టాకు కొరకు దిగువ అడ్రసుతో సంప్రతించండి
సేల్స్ మేనేజర్
జ్యోతి లిమిటెడ్, బరోడా 3


20 వ రోజు
పత్రికల ప్రశంసలు
చిక్కు వేసి ఎల్లలదైన్యాన్ని ప్రతిఫలింపచేసే చిత్రం'
ఆంధ్రప్రభ
మంచి పాటలు ఉన్న చిత్రం'
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
ఈ ఉత్తమ కథా చిత్రం ప్రేక్షకాదరణకు అన్ని విధాలా అర్హమయింది
ఆంధ్రపత్రిక
'కేవలం వినోదపు విలువే కాక అంతకన్న హెచ్చు విలువే వుంటుంది
విశాలాంధ్ర
చూడతగిన సాగింపే చిత్రం జనం దీనికి బాగా నచ్చుతారు
ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక
శ్రీ విజయగోపాల్ వారి
చిట్టి తమ్ముడు
R VATHI
దర్శకత్వం తిలక్
సంగీతం పెండ్యాల
పూర్ణా రిలీజ్
రచన: కొండముది. పాటలు: ఆరుద్ర. ఛాయ: లక్ష్మణ్‌గోరె. నృత్యం: వెంపటి. కళ: తోట

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు(అధ్యక్షులు), ఏటుకూరి బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రింటర్సు విజయవాడ - ౪.